# తెలుగు

# బాలభారతి

## రెండవ తరగతి



# భారత సంవిధానము

## పార్ట్ – IV A

## ప్రాథమిక బాధ్యతలు

**51 ఎ) ప్రాథమిక బాధ్యతలు**

**ప్రతి పౌరుడు ఈ క్రింది బాధ్యతలను మనసారా స్వీకరించి బాధ్యతాయుతంగా ప్రవర్తించవలెను.**

ఎ) రాజ్యాంగ శాసనబద్ధుడై యుండుట. శాసనమందలి ఆశయములనూ, శాసనం స్థాపించే సంస్థలనూ, జాతీయ పతకాన్ని, జాతీయ గీతాన్ని అంకితభావంతో గౌరవించుట.

బి) స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో అన్ని రంగాలలో వ్యవహరించుట.

సి) దేశ సార్వభౌమత్వాన్ని, సమన్వయతనూ, సమగ్రతను రక్షించుట.

డి) దేశరక్షణలో అనుక్షణం సంసిద్ధుడై ఉండుట.

ఇ) ప్రజాజీవనంలో అన్యోన్యతనూ, భ్రాతృభావాన్ని పోషించుట, మత, భాష ప్రాంతీయతత్త్వాలకు వర్గవైరుధ్యములకు అతీతముగా ఉండుట. స్త్రీలను అగౌరవపరచే ఆచారములను విడనాడుట.

ఎఫ్) అమూల్యమైన భారతీయ చారిత్రక సంపదనూ, సుసంపన్న సంస్కృతినీ పరిరక్షించుట.

జి) పర్యావరణాన్ని అడవులను, కొలనులనూ, నదులనూ రక్షించుట, అభివృద్ధి పరచుట, మృగరక్షణ జలజంతు జీవరాసులపై కరుణార్ద్రత.

హెచ్) శాస్త్రీయ మరియు మానవతా దృక్పథాలను అలవరచుకొనుట, జిజ్ఞాసను పెంపొందించు కొనుట, సంస్కరణ తత్వమును పెంపొందించుట.

ఐ) హింసను విడనాడుట, ప్రజల ఆస్తుల విధ్వంసం చర్యలను నిరోధించుట.

జె) వ్యక్తిత్వ శక్తి సామర్థ్యాల ఔన్నత్యాన్ని పెంపొందించుకొనుట ద్వారా మరియూ సమిష్టి కృషి ద్వారా అన్ని రంగాలలో గణనీయమైన స్థాయిని చేరుటకొరకు, శిఖరాగ్ర సాధనకొరకు నిరంతరం కృషి సల్పుట.

కె) రక్షకులు లేదా సంరక్షకులుగా ఉన్నవారందరూ ఆరు నుంచి 14 సంవత్సరముల లోపల పసివారికి విద్యాభ్యాసము చేయు అవకాశమును కల్పించవలెను.

ప్రభుత్వ తీర్మానం క్రమ సంఖ్య : అభ్యాస్-2116/(ప్ర.క్ర.43/16) ఎస్‌డి-4 తేదీ 25.4.2016 ప్రకారం స్థాపించబడిన సమన్వయ సమితి యొక్క తేదీ 19.03.2019 రోజు సమావేశంలో ఈ పాఠ్య పుస్తకమును 2019-20 విద్యాసంవత్సరం నుంచి నిర్దేశించుటకుగాను అనుమతి ఇవ్వబడినది.

# తెలుగు బాలభారతి

## రెండవ తరగతి




మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411 004.


4VNN9U

మీ స్మార్ట్‌ఫోన్‌తో DIKSHA APP నుపయోగించి పాఠ్యపుస్తకం మొదటి పుటలోని QR CODE ను స్కాన్ చేసిన డిజిటల్ పాఠ్యపుస్తకం మరియు పాఠ్యపుస్తకంలోని పాఠాల అధ్యయన-అధ్యాపనలకు ఉపయుక్తమగు దృశ్య-శ్రవణ సాహిత్యం లభిస్తుంది.

ప్రథమ ప్రచురణ : 2019 / First Edition : 2019
పునర్ముద్రణ : 2022 / Reprint : 2022

© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004

ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వహక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థవి. మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థ సంచాలకుల లిఖితపూర్వక అనుమతి లేనిదే ఈ పుస్తకమునందలి ఏభాగమును ఉటంకించుటగాని లేదా పునర్ముద్రించుటగాని చేయరాదు.

**తెలుగు భాషా సమితి**

**శ్రీమతి భమిడిపాటి శారద,** అధ్యక్షులు
**శ్రీమతి టి. సుశీల,** సభ్యులు
**శ్రీ కె.వై కొండన్న,** సభ్యులు
**శ్రీమతి ఎమ్. విద్యా బెనర్జీ,** సభ్యులు
**శ్రీమతి కె. అనురాధ,** సభ్యులు
**శ్రీ భూమనపల్లి విజయభాస్కర్‌రెడ్డి,** సభ్యులు
**శ్రీ మల్లేశం కృష్ణహరి బేతి,** సభ్యులు
**డా॥ శ్రీమతి తులసీ భారత్ భూషణ్,** సభ్య-కార్యదర్శి

***Telugu Langauge Committee***

**Smt. B. Sarada,** Chair Person
**Smt. T. Suseela,** Member
**Sri K. Y. Kondanna,** Memebr
**Smt. M. Vidya Benerji,** Member
**Smt. K. Anuradha,** Member
**Sri B. Vijaybhaskar Reddy,** Memebr
**Sri Mallesham Krishnahari Bethi,** Memebr
**Dr. Smt. Thulasi Bharat Bhushan,** Member-Secretary



**సంయోజకులు**

**డా॥ శ్రీమతి తులసీ భారత్ భూషణ్**
విశేషాధికారిణి, తెలుగు,
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి
మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె

***Co-ordination***

**Dr. Smt. Thulasi Bharat Bhushan**
Special Officer, Telugu

| తెలుగు భాషా అధ్యయన మండలి | *Telugu Langauge Study Group* |
| --- | --- |
| శ్రీమతి వి. రాజేశ్వరి | Smt. V. Rajeshwari |
| శ్రీమతి ఎ. ఎస్. యాదవ్ | Smt. A. S. Yadav |
| శ్రీమతి లక్ష్మీ ప్రసాద్ చలసాని | Smt. Laxmi Prasad Chalasani |
| శ్రీ. రాజ్‌కుమార్ ముత్యాల్‌వార్ | Sri Rajkumar Mutyalvar |
| శ్రీ. అఖిలానందం దేవులపల్లి | Sri Akhilanandam Devulpalli |
| శ్రీ. గుడెల్లి వెంకటేశ్వర్లు | Sri Gudelli Venkateshwarlu |
| శ్రీ. ఉరగొండ గణేశ్ | Sri Uragonda Ganesh |
| శ్రీమతి నాగలక్ష్మి కొంకతి | Smt. Nagalaxmi Konkathi |
| శ్రీమతి స్వాతి పాముల | Smt. Swathi Pamula |



| నిర్మితి | *Production* |
| --- | --- |
| శ్రీ సచ్చిదానంద అఫ్లే | **Sri Sachchidanand Aphale** |
| ముఖ్య నిర్మితి అధికారి | Chief Production Officer |
| శ్రీ సచిన్ మెహతా | **Sri Sachin Mehta** |
| నిర్మితి అధికారి | Production Officer |
| శ్రీ నితిన్ వాణి | **Sri Nitin Wani** |
| సహాయ నిర్మితి అధికారి | Asst. Production Officer |

**ముఖచిత్రం:**
శ్రీ రాజేంద్ర గిరిధారి
**చిత్రములు:**
శ్రీ భటు బాగలే
మరియు
శ్రీ. ఫారుఖ్ నదాఫ్



***Cover:***
Sri Rajendra Giridhari
***Illustrations:***
Sri. Bhatu Bagale
&
Sri. Farukh Nadaf



**అక్షరకూర్పు**
మె. విజయ్ ఆర్ట్ ప్రింటర్స్, పుణె

***Typesetting***
**M/s.Vijay Art Printers,**
Pune



**ప్రకాశకులు**

**శ్రీ వివేక్ ఉత్తం గోసావి**
నియంత్రకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, ప్రభాదేవి, ముంబయి-25.

***Publisher***

**Sri Vivek Uttam Gosavi**
Controller

Paper:
కాగితము :

Print Order No :
ముద్రణాదేశము :

Printer:
ముద్రణ :

# భారత సంవిధానము

## ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య**
**సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ**
నెలకొల్పుటకు మరియు అందరి పౌరులెల్లరకు
సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**,
భావము, భావప్రకటన, విశ్వాసము,
ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**,
అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును**
చేకూర్చుటకు; మరియు వారందరిలో
వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను,
అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**,
పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని,
ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ
దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ,**
**ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి**
**మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే
భారత – భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, బంగ,
వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధితరంగ,
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,
గాహే తవ జయగాథా,
జనగణ మంగలదాయక జయ హే,
భారత – భాగ్యవిధాతా
జయ హే, జయ హే, జయ హే,
జయ జయ జయ, జయ హే

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

# ప్రస్తావన

**ప్రియమైన బాల మిత్రులారా!**

మీ అందరకి రెండవ తరగతిలోకి మనఃపూర్వక స్వాగతం. రెండవ తరగతి తెలుగు బాలభారతి పాఠ్యపుస్తకాన్ని మీ చేతులకందించుచున్నందులకు మిక్కిలి ఆనందించుచున్నాము.

రెండవ తరగతి పాఠశాలవిద్యలో రెండవ మెట్టు మరియు పునాది కూడా. ఈ పునాది పటిష్టమగుటకు మీకు మన తెలుగు భాష చక్కగా మాట్లాడటం, చదవడం మరియు రాయడం రావాలి. ఇంతవరకు మీరు ఇంట్లో, ఇంటి బయట తెలుగు భాష విన్నారు, మాట్లాడారు. చదవడం మరియు రాయడం కూడా కొంతవరకు నేర్చుకున్నారు. కానీ ఇంకనూ చక్కగా సంపూర్ణంగా నేర్చుకొనవలసియున్నది. కావున మీరు సులువుగా నేర్చుకొనుటకు ఈ పాఠ్యపుస్తకము మనోరంజకంగా, ఆనందదాయకంగా ఆకర్షణీయమైన అనేక చిత్రాలతో కృత్యాధారంగా తయారు చేయబడింది.

ఈ పాఠ్యపుస్తకంలో చాలా అభినయ గేయాలు ఉన్నాయి. వీటిని మీరందరు కలిసి అభినయిస్తు పాడుకోండి, చాలా సరదాగా ఉంటాయి. ఇందులో నీతినిబోధించే కథలు, కడుపుబ్బా నవ్వించే హాస్య కథలు ఉన్నాయి. ఈ కథలు వినడానికి, చెప్పడానికి భేషుగ్గా ఉంటాయి. వీటిని మీ పాఠశాల కార్యక్రమాలలో నాటికగా కూడా ప్రదర్శించవచ్చు. చిత్రాలను పరిశీలించి, ఊహించి కథలు తయారు చేయునపుడు మిత్రులకు చెప్పునపుడు మీరు బయటి ప్రపంచాన్ని మర్చిపోయి అందులో లీనమౌతారు. పుస్తకంలోని చిత్రాలను చిత్రమాలికలను చూసి సంభాషిస్తూ మీ అనుభవాలను చెబుతుంటే అందరు ఆసక్తితో వింటారు.

పదాల ఆటలు, సృజనాత్మకకృత్యాల ద్వారా ఆడుతూ పాడుతూ నేర్చుకోండి. తెలుగు భాష అక్షరాలు ముత్యాల సరాలవలె ఉంటాయని ప్రసిద్ధి. కావున చక్కని దస్తూరిని అలవర్చుకోండి. వీటన్నింటిని చేయటం ద్వారా మీరు స్వయంగా అధ్యయనం చేసే అనుభవాన్ని పొందుతారు. అంతేగాక పాఠ్యపుస్తకం మొదటి పుటలోని క్యుఆర్ కోడ్ ద్వారా డిజిటల్ పాఠ్యపుస్తకం మరియు పాఠాలకు సంబంధించిన, అధ్యయన-అధ్యాపనలకు ఉపయుక్తమగు దృశ్య-శ్రవణ సాహిత్యం లభిస్తుంది. దానిని తప్పక వినియోగించుకొనగలరు.

రెండవ తరగతి పూర్తయ్యేలోపు మీరు చక్కగా మాట్లాడటం, చదవడం, రాయడం నేర్చుకుంటారు. అంతేగాక ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పెద్దలు నిర్వహించే ప్రాత్యక్షికాల ద్వారా నేర్చుకునే విషయాలు మరువలేనివిగా ఉంటాయి. మిత్రులారా! మీరు ఆనందంగా ఆహ్లాదంగా తెలుసుకుంటూ, నేర్చుకుంటూ గొప్ప వ్యక్తులుగా ఎదగండి. మీ అందరికి శుభాభినందనలు.

**(డా. సునిల్ మగర్)**
సంచాలకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్య పుస్తక నిర్మితి మరియు
పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004.

పుణె
తేది : 6 ఏప్రిల్ 2019
భారతీయ సౌరమానం : 16 చైత్రం 1941









# ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు....

పిల్లలు ఒకటవ తరగతిలో వర్ణమాలలోని అన్ని అక్షరాలను, గుణింతాలను కృత్యాధార పద్ధతిలో కూలంకషంగా నేర్చుకున్నారు. సారూప్యద్విత్వాలను పుస్తకం చివరలో పరిచయం చేయడం జరిగింది. ప్రస్తుతం ఈ రెండవ తరగతి పాఠ్యపుస్తకం విద్యార్థుల పూర్వజ్ఞాన పునర్విమర్శతో ప్రారంభించబడింది. అందులకై 'అ, ఆ, ఇ, ఈ' అను ప్రారంభ పుటలు కేటాయించడమైనది. **'వర్ణమాల పాట' పుట సంఖ్య 'అ'** ద్వారా ఆడుతూపాడుతూ వర్ణమాలలోని అక్షరాలన్నింటిని వాటి క్రమంలో గుర్తుతెచ్చుకుంటారు. అభ్యాసంలో రాయడం ద్వారా దృఢపరచుకుంటారు.



**గుణింతాల పదాలు-చదువుదాం-పూరిద్దాం (పుటసంఖ్య-ఆ)** ద్వారా గుణింతాల పునర్విమర్శ జరుగుతుంది. తెలుగుభాష అజంతభాష కానీ ప్రస్తుత కాలంలో హలంతమైన పేర్లు ప్రాచుర్యాన్ని పొందాయి. అంతేగాక వ్యక్తి, స్థల నామాలు, అన్యభాషాపదాలు మొదలగునవి పొల్లు (ఁ) అక్షరంకలిగి ఉంటాయి. కావున వాటిని ఈ పుటలోనే పరిచయం చేయడం జరిగింది. వాటిని చక్కగా అభ్యసింపజేయండి.






**'చిత్రాలు చూస్తా-పదాలు రాస్తా' (పుటసంఖ్య-ఇ)** ద్వారా చిత్రాల సహాయంతో గుణింత పదాలను ఆసక్తికరంగా అభ్యసించునట్లు ప్రోత్సహించవచ్చు.

**వస్తువుల పేర్లను రాద్దాం-వాక్యాలలో ఉపయోగించి చెబుతాం (పుటసంఖ్య-ఈ):** ఈ పుటలోని అభ్యాసాల ద్వారా స్వయంగా ఆలోచించి స్వేచ్ఛగా వాక్యాల రూపంలో భాషను వ్యక్తపరచుటకు ప్రతి ఒక్క విద్యార్థికి అవకాశాన్ని కల్పించాలి.

రెండవ తరగతిలో విద్యార్థులకు సారూప్యద్విత్వాలు (పుటసంఖ్య: 4, 5, 9, 10, 11, 14, 15, 16, 17) వైరూప్యద్విత్వాలు (పుట సంఖ్య : 21, 22, 23, 24, 27, 28, 29, 30) మరియు సంయుక్తాక్షరాలు (పుట సంఖ్య: 40, 41), చిన్న చిన్న గేయాలు/కథల రూపంలో పరిచయం చేయడమైనది. వీటిని పిల్లలు చిత్రాలతో కూడిన మనోరజంకమైన కృత్యాల ద్వారా చక్కగా నేర్చుకొనగలరు. అయినప్పటికి వీటిని వరుసగాకాక మధ్యమధ్యలో ఆనందదాయకమైన గేయాలు/కథలు/దైనందిన జీవనానికి ఉపయుక్తమైన విషయాలు/చిత్రమాలికలు మొదలగు వాటిని వింటూ, పాడుతూ, చూస్తూ, ఆడుతూ విసుగు చెందని రీతిలో ఆహ్లాదంగా, సునాయాసంగా అభ్యసిస్తారు.






**అభినయగేయాలు** : పుస్తకంలోని జేజేలు (పుటసంఖ్య-1), వారములపాట (6,7), ఎవరు నేర్పారు? (20), ఒత్తులపాట (32), బొంగరం (39), చిట్టి చెల్లెలు (45), షికారు (52), వన్నె చిన్నెలు (55), ఎందుకు? (62), ఆరోగ్యం-ఆనందం (67) అను గేయాలకు ఉపాధ్యాయులు చక్కని బాణీలను కూర్చి పిల్లలు










లయబద్ధంగా, స్పష్టమైన ఉచ్చారణతో, అభినయంతో పాడునట్లు ప్రోత్సహించి మరియు పాఠశాలలో జరుపుకునే వివిధ ఉత్సవాలలో ప్రదర్శించునట్లు ఏర్పాటు చేయండి.

**పాఠాలు/కథలు :** పుస్తకంలోని అమ్మమాట (35), మర్యాదరామన్న తీర్పు (48), పుట్టినరోజు పండుగ (57), దిక్కులు (62), బాలరాముడు-పాలబువ్వ (64), తుంటరికోతి (68), పదాలగారడి (72)లను ఉపాధ్యాయుడు చక్కని కథాకథన నైపుణ్యాలను ప్రదర్శిస్తూ తగిన వేషధారణ/ముఖానికి తొడుగులు (మాస్కులు) సమకూర్చుకొని విద్యార్థుల భాగస్వామ్యంతో అధ్యయన అధ్యాపన ప్రక్రియను కొనసాగించవలెను. అట్టిచో విద్యార్థులు ఇనుమడించిన ఉత్సాహముతో భాషాధ్యయనం చేయగలరు మరియు నేర్చుకొన్న విషయాలు వారి మనసున చిరకాలము నిలుపగలరు.



**భాషావగాహన :** పుస్తకంలోని మంచి మాటలు (అనులేఖనం) (19), సమూహకృత్యం (34), వ్యతిరేక పదాలు విరామ చిహ్నాలు (50), ఒకటి-అనేకం (వచనములు), రంగులు (జతపరుస్తా), చిత్రాలు గమనించండి (58), సమూహపదాలు (59), చదువుతా (59), కథను పొడిగిస్తా (66), చిత్రాలు చూచి ప్రశ్నలు వేయుట (71) ద్వారా పిల్లలు భాషావగాహన చేసుకొని స్వేచ్ఛగా తమ (61), అభిప్రాయాలను వెళ్ళడించుటకు సృజనాత్మకతను పెంపొందించుటకు ప్రోత్సహించవలెను. అంతేగాక మెల్లమెల్లగా నియత భాషాలక్షణాలను కూడా సునాయసంగా అవగతం చేసుకుంటారు.




**చిత్రకథలు :** పుస్తకంలోని ఒకరికొకరు సాయము (8), మొగ్గవేసే మేజోళ్ళు (13), ఉయ్యాల జంపాల (26), చిత్రాలు ఏ వయస్సు వారినైనా ఆకర్షిస్తాయి. ఇక పిల్లల విషయంలో చెప్పనక్కరలేదు. చిత్రాలను చూచి కథలు చెప్పడంలో ప్రతి విద్యార్థికి తమదైనశైలి ప్రతిభ, సృజనాత్మకతలు ఉంటాయి. ఈ చిత్రకథల ద్వారా వీటిని సునాయసంగా వెళ్ళడించునట్లు చేయవచ్చును.

**అనుసరణ పఠనం :** (పుట 7,8) విద్యార్థులు ఉపాధ్యాయులననుసరిస్తూ చదువుతారు చక్కని ఉచ్చారణతో చదవటం నేర్చుకుంటారు.



**చిత్రమాలికలు/సంభాషణ చిత్రాలు :** పుస్తకంలోని హరితసేన (3), చిత్రాలు చూద్దాం-పేర్లురాద్దాం (33), నేను-నాపని (51), రహదారి నియమాలు (54), చిత్రాన్ని చూద్దాం-సొంత మాటల్లో రాద్దాం (61) ద్వారా పర్యావరణ-పరిరక్షణ, వృత్తులు, రహదారి నియమాలు, మంచి నడవడిక-బాధ్యతలు, పండుగలు మొదలగు దైనందిన జీవనోపయోగకర విషయాలను తెలుసుకొని అలవర్చుకొని ఉత్సాహంగా పాటించునట్లు ప్రోత్సహించాలి, వీలైనన్ని విషయాలను (ఉదా: మొక్కలు పెంచుట, సురక్షితంగా రోడ్డుదాటుట, నీటిని పొదుపు చేయుట మొదలగునవి) ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పిల్లలతో కలిసి ప్రాత్యాక్షికాలు (Practicals) నిర్వహించినచో వాటి ఉపయోగము ఇనుమడించి ప్రభావవంతమగును.

పిల్లలు సంస్కారం, ప్రతిభాపాటవాలు పెంపొందించుటలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పెద్దలపాత్ర మహోన్నతమైనది. కావున మీరందరూ పాఠ్యపుస్తకంలోని విషయాలేకాక స్వయంగా మరిన్ని విషయాలను కథలను, పాఠాలను, కృత్యాలను సందర్భానుసారంగా పిల్లలకు నేర్పగలరు.



# 2వ తరగతి - తెలుగు అధ్యయన ఫలితాలు

| అధ్యయన-అధ్యాపన ప్రక్రియ | అధ్యయన ఫలితాలు |
|---|---|
| **విద్యార్థులందరు (భిన్న రూపంలో యోగ్యులైన విద్యార్థులతో) వ్యక్తిగతంగా జట్లుగా సామూహికంగా, పనిచేయుటకు అవకాశం మరియు ప్రోత్సాహం కల్పించాలి, అనగా వారికి**<br>• తమ భాషలో మాట్లాడుటకు, చర్చించుటకు తగినంత స్వేచ్ఛ మరియు అవకాశం ఇవ్వాలి.<br>• తెలుగులో విన్న మాటలు, కవితలు, కథలు, మొదలగు వాటిని తమ శైలిలో మరియు తమ భాషలో చెప్పడం/ప్రశ్నించడమేగాక వాటిలో తమ ఆలోచనలను కలుపుటకు అవకాశం కల్పించాలి.<br>• పిల్లలు తమ భాషలో పలికిన మాటలను తెలుగు లేదా ఇతర భాషల్లో (ఏ భాషలైతే తరగతిలో ఉన్నాయో లేదా ఏ భాషకు చెందిన వారు తరగతిలో ఉన్నారో) తిరిగిచెప్పే అవకాశం ఇవ్వాలి. దానివల్ల ఆ భాషలకు తరగతిలో సముచితమైన స్థానం లభిస్తుంది. తద్వారా వారి పదసంపత్తి, అభివ్యక్తీకరణలో కూడా అభివృద్ధికి అవకాశం లభిస్తుంది.<br>• పఠన వేదిక (Study corner) లో స్థాయి అనుసారము విభిన్న రకాల, విభిన్న భాషల్లో (పిల్లల భాషలు, తెలుగు మొ.) ఆసక్తికర సాహిత్యం ఉదా - బాలసాహిత్యం, పిల్లల పత్రికలు, పోస్టర్లు, దృక్‌శ్రావ్యఫలకాలు సామగ్రి అందుబాటులో ఉంచాలి.<br>• చిత్రాల ఆధారంగా ఊహించి వేర్వేరు రకాల కథలు, కవితలు అభ్యసించుటకు అవకాశం కల్పించాలి.<br>• విభిన్న ఉద్దేశాలను దృష్టియందుంచుకొని అధ్యయనంలోని వివిధ కోణాలకు తరగతిలో ఉచితస్థానం కల్పించే అవకాశం ఉండాలి. ఉదా - ఒక కథలో ఏదేని విషయాన్ని చదవటం, కథలో జరిగిన విభిన్న సంఘటనలను క్రమంలో అమర్చుట, ఏదేని సంఘటన జరుగుటకుగల కారణాన్ని చెప్పుట, పాత్రలకు సంబంధించి నచ్చినవి లేదా నచ్చని వాటి గురించి చెప్పగల్గుట మొదలగునవి.<br>• కథలు, కవితలు మొదలగు వాటిని చదివి చెప్పుట మరియు వాటిపై చర్చించుటకు అవకాశం కల్పించాలి.<br>• విన్న, చూసిన విషయాలను తమదైన పద్ధతిలో కాగితంపై రాయుటకు అవకాశం కల్పించాలి. ఇవి చిత్రాల రూపంలో లేదా పదాలు, వాక్యాలుగా ఉండవచ్చును.<br>• పిల్లలు ఆకృతుల ద్వారా అక్షరాలను లేఖనం చేయునపుడు ఆశించిన ఆకృతిని సరిగా వ్రాసే కౌశల్యాన్ని ప్రదర్శించాలి. దీనికొరకు తరగతిలో వారికి ప్రోత్సాహం కల్పించాలి.<br>• పిల్లల స్వీయ లేఖనాన్ని భాషాధ్యయన ప్రక్రియలో భాగంగా పరిగణించాలి.<br>• సందర్భం మరియు ఉద్దేశాలనుసరించి ఉపయుక్తమైన పదాలు మరియు వాక్యాల నభ్యసించి వాటిని తయారు చేయుటకు అవకాశం కల్పించాలి. | పిల్లలు -<br>02.08.01 వివిధ సందర్భాలలో తమ సొంత భాష లేదా పాఠశాలలోని మాధ్యమ భాషనుపయోగించి మాట్లాడుతారు. ఉదా-సమాచారం పొందటానికి ప్రశ్నలు అడగటం, స్వీయ అనుభవాలను పంచుకోవటం, తమ అంచనాలను వ్యక్తపరచడం.<br>02.08.02 కబుర్లు, కథలు, కవితలు మొ. వాటిని శ్రద్ధగా విని తమ భాషలో తెలుపుదురు/వినిపించుదురు.<br>02.08.03 చూసిన, విన్న కబుర్లు, కథలు, కవితలు మొదలగు వాని గురించి మాట్లాడుతారు. తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తారు.<br>02.08.04 తమ పరిసరాలతో జరిగిన, విన్న, చూసిన సంఘటనలను ఆధారపడిన కవితలు, కథలు, పోస్టర్లు, ప్రకటనలు మొదలగు వాటితో జోడించి కలుపుతు మాట్లాడుతారు.<br>02.08.05 పదాలు మరియు ధ్వనుల ఉచ్చారణలోని ఆనందాన్ని పొందుతు లయబద్ధమైన ప్రాసగల పదాలు తయారుచేస్తారు. ఉదా. గట్టుమీద చెట్టు, చెట్టుమీద పిట్ట.<br>02.08.06 తమ ఊహాశక్తితో కథలు, కవితలు మొదలగునవి వినిపిస్తారు/ వింటారు / ముందుకు పొడిగిస్తారు.<br>02.08.07 తమ స్థాయి మరియు ఇష్టాన్ని బట్టి కథలు, కవితలు, చిత్రాలు, పోస్టర్లు మొదలగు వానిని ఆనందంతో చదివి వాటిని గూర్చి ప్రతిస్పందించి వ్యక్తపరుస్తారు, ప్రశ్నలు అడుగుతారు.<br>02.08.08 చిత్రాలలోని సూక్ష్మ మరియు దృశ్య రూపాలను ప్రత్యేక దృష్టిసారించి పరిశీలిస్తారు.<br>02.08.09 చిత్రాల్లో లేక చిత్రమాలికలో సంభవించే సంఘటనలు, పనులు పాత్రలు. మొదలగు వానిని కథసూత్రంలో ఒకే అర్థం చేసుకొంటారు, ఆనందిస్తారు.<br>02.08.10 పరిచిత/అపరిచిత లిఖిత సాహిత్యంలో రసానుభూతి పొందుతారు మరియు అర్థం వెదకుటకు వివిధ ఉపాయాలను పయోగిస్తారు. ఉదా. చిత్రాలు, లేక ప్రింట్ చేసిన వాటితో ఊహించుట, అక్షరాలు మరియు ధ్వని సంబంధాన్ని ఉపయోగించుట, పదాలను గుర్తించడం, పూర్వానుభవం మరియు జ్ఞానాన్నుపయోగించి అర్థాన్ని ఊహించటం.<br>02.08.11 లిఖిత, ముద్రించిన పరిచ్ఛేదంలోని అక్షరాలు, పదాలు మరియు వాక్యాల భావనను స్పష్టంగా గుర్తిస్తారు. ఉదా. 'నా పేరు విమల' ఈ వాక్యంలో ఎన్ని పదాలున్నాయో చెప్పండి? 'విమల' అను పదంలో ఎన్ని అక్షరాలున్నాయి అవి ఏవి?<br>02.08.12 వర్ణమాలలోని అక్షరాలు మరియు వాటి ధ్వనిని గుర్తిస్తారు.<br>02.08.13 పాఠశాల బయట మరియు పాఠశాలలో (పఠన వేదిక (study corner)/గ్రంథాలయం) తమకు నచ్చిన పుస్తకాలను ఎన్నుకొని చదువుటకు ప్రయత్నించును.<br>02.08.14 సొంత లేక ఉపాధ్యాయులు నిర్ణయించిన ఉపక్రమాలలో భాగంగా చిత్రాలు, అడ్డు-నిలువు రేఖలు, అక్షరాలు - ఆకృతులతో ముందుకు సాగుతు తమ పద్ధతిలో లేఖనం మరియు స్వీయ-నియంత్రిత లేఖనం (Conventional writing) చేస్తారు.<br>02.08.15 విన్నవి లేదా తమ మనసులోని మాటలను తమదైన పద్ధతిలో మరియు రకరకాల చిత్రాలు/పదాలు/వాక్యాల ద్వారా (లిఖిత రూపంగా) అభివ్యక్తీకరిస్తారు.<br>02.08.16 తమ నిత్యజీవితం మరియు పరిసరాల ద్వారా గడించిన అనుభవాలను తమ లేఖనంలో వ్యక్తపరుస్తారు.<br>02.08.17 తమ ఊహాశక్తితో ఏదేని కథ, కవితను పూర్తి చేయుటకు ప్రయత్నిస్తారు. |

సంసిద్ధత కృత్యాలు:

# వర్ణమాల పాట

## విందాం - పాడుదాం - అభినయిద్దాం.


అ ఆ ఇ ఈ చదవాలి అందరమొకటై మెలగాలీ
ఉ ఊ ఋ ౠ ఎ ఏ ఐ ఉండును మనకవి నేస్తాలై
ఒ ఓ ఔ అం అః లూ వచ్చే రోజుకు కిరణాలు
క ఖ గ ఘ ఙ లూ కలసి ఉన్నచో విజయాలు
చ ఛ జ ఝ ఞ లూ చక్కగ చదివితె ఫలితాలు
ట ఠ డ ఢ ణ లూ టక్కున దొరుకును బహుమతులు
త థ ద ధ న వ్రాయి తప్పులు వెదకుట తప్పోయి
ప ఫ బ భ మ దిద్దు పలికిన మాటలు తప్పొద్దు!
య ర ల వ శ ష స హ ళ క్ష ఱ లు
అన్నీ చక్కగ నేర్వాలి. అందరి మెప్పును పొందాలి.

- శ్రీ గండూరి లక్ష్మీనారాయణ


## ముందు-వెనక అక్షరాలను గుర్తించి రాయండి.

ఉదా: ఖ ....... గ ....... ఘ     1. ...... ఈ ......


2. ....... ఢ .......     3. ...... హ ......



## పదాలు చదువుతా - రాస్తా


అరటి
గణపతి
రథము
చీమ
రైతు
ఊడ
తాళం
ఏడు
కొంగ
తలుపు
అంపం
మామిడి
కాకి
జిలేబి
గాలిపటం
ఒంటె
వంకాయ
ఇటుక
గులాబి
పాము
ఆవు
కుళాయి
కోడి
కంఠం
బొంగరం
శరం
మందారం
వృక్షం
మిరప
సింహం
పులి
సీసా
గడియారం
గాజులు
ఎలుక
ఉంగరం
బంతి
గౌను
ఈల
రూపాయి

- గుణింతాల పదాలు చదువుదాం - పూరిద్దాం.




1. కమలం, కాయ, కిటికి, ___టకం, కుండ, కూజ, కృషి, కెరటం, కేక, కైక, కొంగ, కోట, ______రవులు, కంచం.





2. తల, తాత, ___లకం, తీగ, తునక, తూకం, తృణం, ___ ర, తేమ, తైలం, ___డ, తోట, తౌడు, తంబుర.




3. నగ, నావ, నింగి, నీరు, నురుగు, ___ రు, నృపుడు, నెమలి ___ ల, నైజం, నొసలు, ___ రు, నౌక, నంది.




4. ___ర, మామ, మిరప, మీసం, ముఖం, మూల, ___గం, మెడ, మేడ, ___దానం, మొలక, మోకాలు, మౌనం, మంచం.





5. దయ, దారం, దిశ, దీపం, ___రద, దూడ, దృఢం, దెస, దేశం, దైవం, దొర, దోమ, దౌడు, ___డ.

- విందాం - పలుకుదాం - ధ్వనిని గుర్తిద్దాం.

| గౌతమ్ | సురేష్ | సుమిత్ | కమలాకర్ | విజయ్ | వినయ్ | మొబైల్ | ఫోన్ |
|---|---|---|---|---|---|---|---|

- వలయంలోని అక్షరం చేర్చి పేర్లు చదువుదాం, రాద్దాం

| | | | |
|---|---|---|---|
| ర్ | సాగర్ | పేప____ | సోలాపూ____ |
| య్ | అభ____ | విన____ | అజ____ |
| ష్ | సతీ____ | నరే____ | సురే____ |
| ద్ | హైదరాబా____ | ఆదిలాబా____ | నిజామాబా____ |



- చిత్రంలోని వస్తువుల పేర్లను రాద్దాం. వాటిని వాక్యాలలో చెబుదాం.



ఉదా: తోరణం ________ ________

________ ________

________ ________




ఉదా: సీతాఫలం ________ ________

________ ________

________ ________

చిత్రాలలోని తేడాలను గమనిద్దాం - చెబుదాం రాద్దాం.



# జేజేలు

విందాం - పాడుదాం - అభినయిద్దాం.




భారత మాతకు జేజేలు
బంగరు భూమికి జేజేలు

జాతి నేతలకు జేజేలు
జాతి పతాకకు జేజేలు

భారత సేనకు జేజేలు
అన్న దాతలకు జేజేలు

అమ్మా నాన్నకు జేజేలు
అందరు జనులకు జేజేలు

పంతులు గారికి జేజేలు
పండిత వరులకు జేజేలు


బాలలందరకు జేజేలు
భావి పౌరులకు జేజేలు

– కీ.శే. సమతారావు



## కృత్యవేదిక

**1) కలిపి రాద్దాం.**




ఉదా: భావి పౌరులకు జేజేలు.

__________________________

__________________________

__________________________

**2) చిత్రాన్ని చూద్దాం - సంభాషిద్దాం.**




**3) తెలిసిన గేయాలను అభినయిస్తూ పాడుదాం.**

**4) చిత్రాలను చూద్దాం - పేర్లు చెప్పుదాం.**





# చిత్రమాలిక




## చిత్రాన్ని చూద్దాం - ఆలోచిద్దాం

'హరితసేన' పిల్లలు ఇంటికి వెళుతూ నేలపై ఒక గింజ పడి ఉండటం చూశారు. చూసి ఏం చేశారో చెపుదాం, గింజ నుండి ఏం వచ్చిందో బొమ్మ గీద్దాం.





చెట్లనుంచి లభించే వాటి చిత్రాలు గీద్దాం. రంగులు వేద్దాం.



# సారూప్య ద్విత్వాలు

## గ - ్గ

- వినదాం - అందాం



మొగ్గ మొగ్గ గులాబి మొగ్గ

ముగ్గు ముగ్గు రంగుల ముగ్గు






దగ్గు  బొగ్గు

ముగ్గు  మగ్గము

తాత బిగ్గరగా దగ్గెను.

అగ్గితో బొగ్గులు వెలిగించు.

జగ్గారావు మగ్గము నేసెను.

రమణి ముగ్గులు వేసింది.

### కృత్యాలు:

- పదాలు రాద్దాం :

ఉ, బొ, ద, ము — గ్గ

ఉదా: ఉగ్గు

______


______

______

- గడిని సరియైన అక్షరంతో పూరిద్దాం.



| | మొ |
|---|---|
| బు | |



- చదువుతా-రాస్తా :

పగ్గము, దగ్గర, గుగ్గిలం, సోగ్గాడు, తగ్గు

# చ - ్చ

- వినదాం - అందాం



పచ్చిక మేసెను మచ్చల ఆవు
పచ్చపచ్చని ఆకుల నడుమ
ముచ్చటైన పిచ్చుక గూడు





నిచ్చెన

కుచ్చులు

పచ్చడి

గచ్చు

పుచ్చకాయ

ముచ్చటైన పాపాయికి కుచ్చులటోపి.

గచ్చునేలపై అచ్చనగాయలు ఆడారు.

బాబాయి పుచ్చకాయ తెచ్చాడు.

పచ్చపచ్చని ఆకుల నడుమ పచ్చని చిలుకనుచూశారు.

## కృత్యాలు

- పదాలు రాద్దాం

అ, ఇ, ఎ, ము → చ్చట

______

______

______

______

- గడిని సరియైన అక్షరంతో పూరిద్దాం?



| | | |
|---|---|---|
| | కు | |
| పి | | క |
| | లు | |

- చదువుతా-రాస్తా



అచ్చు, హెచ్చు, పచ్చికాయ, పచ్చజెండా, జడకుచ్చులు, మచ్చల ఆవు, చింతకాయ పచ్చడి, కుచ్చుతోక.

# వారాల పాట

**విందాం - పాడుదాం - అభినయిద్దాం.**



ఆదివారం నాడు అరటి మొలచింది
సోమవారం నాడు సుడివేసి పెరిగింది



మంగళవారం నాడు మారాకు తొడిగింది
బుధవారం నాడు పొట్టిగెల వేసింది



గురువారం నాడు గుబురులో దాగింది
శుక్రవారం నాడు చూడగా పండింది





శనివారం నాడు చకచకా గెలకోసి



అందరికి పంచితిమి అరటి అత్తములు
అబ్బాయి! అమ్మాయి! అరటి పండ్లివిగో!







## కృత్యవేదిక

**1) సరియైన వారాల పేర్లతో ఖాళీలు పూరిస్తా.**

| నిన్న | ఈ రోజు | రేపు |
|---|---|---|
| | ఆదివారం | |
| | సోమవారం | |
| | మంగళవారం | |
| | బుధవారం | |
| | గురువారం | |
| | శుక్రవారం | |
| | శనివారం | |


**2) వారాల పేర్లతో పూరిద్దాం.**

ఆదివారం → ______ → మంగళవారం → ______

______ ← శుక్రవారం ← ______



**విందాం పాడుదాం. (అనుసరణ పఠనం)**




### వారాల బండి


బాల బాలికలు రారండి, వారాల బండి ఎక్కండి.
ఆదివారం రైలు - ఆగ్రాకు వెళుతుంది.
సోమవారం రైలు - సోలాపూర్ పోతుంది.
మంగళవారం రైలు - మధురకు వెళుతుంది.
బుధవారం రైలు - భువనగిరి పోతుంది.
గురువారం రైలు - గోవాకు వెళుతుంది.
శుక్రవారం రైలు - శ్రీనగర్ పోతుంది.
శనివారం రైలు - శహాబాదు వెళుతుంది.
ఒక్కొక్క చోటుకే వెళదాం! భారత యాత్ర చేద్దాం!

# ఒకరికొకరు సాయం


**అనుసరణ పఠనం**




మనం ముగ్గురం కలిసిమెలిసి స్నేహంగా ఉందాం.



గాలి దుమారం వస్తోంది. గబగబా నాలో కూర్చోండి.



అరే! కాలువ దాటాలి. పదండి నేను దాటిస్తా.



విచ్చుకున్నా. ఛలో! ఛలో! త్వరగా నాకిందికిరండి.

# జ - ్జ

- విందాం - అందాం

బుజ్జిమేక బుజ్జిమేక ఎచటికెళితివి?
బొజ్జనిండ ఆకులు తినుటకెళితిని.






మజ్జిగ

బజ్జీలు

సజ్జ

కజ్జికాయలు

మజ్జిగ తాగటం మంచిది.

దీపావళికి కజ్జికాయలు చేశారు.

బుజ్జాయి బొజ్జనిండా బజ్జీలు తినెను.

సజ్జ చేనులో బుజ్జిమేక.

కృత్యాలు :

- చిత్రాల సహాయంతో ఖాళీలను పూరిద్దాం.

ఉదా:  బె __జ్జ__ ము

బు ______ 

 బ ______

 గు ______

- చెట్టులోని అక్షరాలతో పదాలు రాద్దాం.




| | | |
|---|---|---|
| | | |

- చదువుతా-రాస్తా

ఒజ్జ, సజ్జకంకి, పూలసజ్జ
మామిడి గుజ్జు, సూదిబెజ్జము.

# ట - ్ట

- విందాం - అందాం

గోదావరి గట్టుంది.
గట్టుమీద చెట్టుంది.

చెట్టుమీద పిట్ట ఉంది.
పిట్టనోటిలో రొట్టె ఉంది.






పుట్ట

పట్టు

పట్టీలు

అట్టపెట్టె

చెట్టుకింద చీమల పుట్ట.

పట్టు పరికిణీ కట్టుకో, పట్టీలు పెట్టుకో.

అట్టపెట్టెలో మట్టి పిడతలు పెట్టు

కృత్యాలు :


- 'ట' ఒత్తును చేర్చి పదాలు రాస్తా.

ఉదా: చెటు = చెట్టు    బొటు = ______

పుట = ______    అట = ______

రొటె = ______    పటి = ______

- చేప తోకలోని ఒత్తు అక్షరంతో పదాలు రాద్దాం.





- చదువుతా-రాస్తా

ఉట్టి, మెట్టు, జట్టు, జుట్టు, పట్టణం, చుట్టము,
ఆకులకట్ట, నీటితొట్టి, పుట్టమట్టి, తిలకంబొట్టు, గోధుమరొట్టె

# డ - ్డ

- వింటాం - అంటాం






లడ్డు

ఇడ్డెన

ఒడ్డాణం

బిడ్డ

ఇడ్డెనలు వడ్డించు.

బిడ్డ చేతిలో లడ్డు.

నీ ఒడ్డాణం బాగుంది.

**కృత్యాలు :**

- చదువుతా. చూసి రాస్తా.


1) ఒడ్డు మీద గడ్డి

_______________________

2) గడ్డి మేసె గొడ్డు

_______________________

- గాలిపటం తోకలోని ఒత్తుతో పదాలు రాద్దాం.




_______________

_______________

_______________

_______________

_______________

- చదువుతా-రాస్తా

గడ్డము, గొడ్డలి, ఒడ్డాణము, అడ్డదారి, బూందీలడ్డు, కోడిగుడ్డు, ఇనుపకడ్డీ

## కృత్యవేదిక

1) | ్గ, ్చ, ్జ, ్ట, ్డ | ఒత్తులను సరియైన చోట పెడదాం, చదువుదాం.

ఉదా: <u>బొగ్గులు</u>

పిచుక, బజీలు, మగము, పటీలు, బిడ, ముచట, గడి, మజిగ, మటి.

2) ప్రాసపదాలు జతచేస్తా




ఉదా: బొగ్గ - దగ్గ

చెట్టు - __________ గచ్చు - __________

సజ్జ - __________ గుడ్డు - __________

3) పదాలను కనుగొందాం. రాద్దాం.

| | | | |
|---|---|---|---|
| మ | గ్గ | ము | బె |
| జ్జి | బొ | గ్గు | జ్జ |
| గ | ట్టు | ప | ము |
| డ్డి | ము | చ్చ | ట |

4) విందాం-రాద్దాం.

దగ్గర, ఒడ్డు, నిచ్చెన,

బెజ్జము, బుట్ట, ముగ్గు,

పిచ్చుక, మజ్జిగ,

మెట్టు, ఇడ్డెన.

5) పాట పాడుతా.


చెట్టు మీద పాల పిట్ట - చెట్టు కింద పాము పుట్ట.

గుడిసె పైన కోడి పెట్ట - గూడులోన బుజ్జిపిట్ట.

కుడివైపు పొట్టిగుట్ట - ఎడమవైపు సజ్జచేను.

# మొగ్గలేసే మేజోళ్ళు

## చిత్రపఠనం చేద్దాం - చర్చిద్దాం - కథచెబుదాం.



విద్యార్థులతో సంభాషిస్తూ ప్రశ్నలు అడుగుతూ కథ చెప్పించండి.

## ద - ్ద

- విందాం - అందాం

ముద్దు ముద్దు పాపాయి
అద్దంలోకి చూసింది
ఎవరీ పాపని
అద్దాన్ని అడిగింది.





ఎద్దు

మద్దెల

చద్ది

అద్దం

పెద్దల మాట చద్దిమూట.

అంతఃపురంలో అద్దాల గది.

అద్దాల మేడలో మద్దెల దరువు.

**కృత్యాలు:**

- సరియైన చోట ‘ ్ద ’ వత్తు చేర్చి వాక్యాలు తిరిగి రాస్తా.

ఉదా: ముదు ముదు పాపాయి.
ముద్దు ముద్దు పాపాయి.

1) పెదల మాట చది మూట.

_______________________

2) అదాల మేడలో మదెల దరువు.

_______________________

3) పొదున నిదుర లేవాలి.

_______________________

- జతపరిచి రాద్దాం.




- చదువుతా - రాస్తా

గద్ద, మిద్దె, ఖద్దరు, పొద్దున, బొద్దింక, సరిహద్దు, ఎద్దులబండి, వెదురు బద్ద, చెవిదుద్దులు.

# ప - ్ప

● విందాం - అందాం

గొప్పలు చెప్పకు
తిప్పలు తప్పవు.

ఆడిన మాటను
తప్పకు ఎప్పుడు.





కప్ప

అప్పడం | దుప్పటి
డప్పు | చప్పుడు

అప్పడం కరకరలాడును.

నాగప్ప దుప్పటి కప్పుకొనెను.

రంగప్ప డప్పుతో చప్పుడు చేసెను.

కృత్యాలు:


● ప్ప/ప్పి, ఒత్తు అక్షరంతో పూరిద్దాం.

ఉదా: దుప్పటి, ____________

క __________, గొ _________

దు __________, అ _________ డం.

● పదాలు రాద్దాం.




____________

____________

____________

____________

____________

● చదువుతా-రాస్తా

దుప్పి, పప్పు, అప్పు, ఎప్పుడు, ఇప్పుడు
డప్పులచప్పుడు, ఒప్పులకుప్ప.

ఉప్పు లేని పప్పు చప్పన.

మెప్పు కోసం తప్పు చెప్పకు.

# బ - ్బ

- విందాం - అందాం

సుబ్బుని కోసం చేశారు కొబ్బరి బొబ్బట్లు.
సుబ్బరంగా బొబ్బట్లను తిని
సుబ్బడు ఉబ్బి తబ్బిబ్బాయె.





కొబ్బరి

డబ్బా    బెబ్బులి    డబ్బులు    రుబ్బురోలు

అబ్బాయి డబ్బాలో డబ్బులు వేశాడు.

సుబ్బడు బెబ్బులిని చూసి బెదిరాడు.

## కృత్యాలు:

- సరియైన అక్షరంతో ఖాళీని పూరిద్దాం.

| | | | | | |
|---|---|---|---|---|---|
| బ్బా | బ్బు | బ్బ | బ్బి | బ్బె | బ్బై |

ఉదా: డెబ్బై

1) కొ ___ రి 2) డ ___ 3) సి ___

4) బొ ___ ర 5) రు ___ రోలు

- గడినుడి పూరిద్దాం.





| | |
|---|---|
| | మ |
| స | |





| | | |
|---|---|---|
| | రి | |
| కొ | | రి |
| | ను | |

- చదువుతా-రాస్తా

గబ్బిలం, ఇసుకదిబ్బ, చెంపదెబ్బ, రంగుల రిబ్బను, డబ్బాలో డబ్బులు, బొబ్బెరలు రుబ్బారు, అబ్బో! బెబ్బులి.

## ళ - ళ

రింగు రింగు బిళ్ళ రూపాయి బిళ్ళ.
పళ్ళెంలో బిళ్ళ. పావలా బిళ్ళ
తిరుగు తిరుగు బిళ్ళ. నే తిరుగుతాలే బిళ్ళ.



నీళ్ళు కళ్ళు కాళ్ళు గోళ్ళు

కళ్ళు రెండు చూచుటకు.
కాళ్ళు రెండు నడుచుటకు.
నీళ్ళతో కాళ్ళు, చేతులు కడుగుకో.
గోళ్ళను కొరకరాదు.

## శ - శ

దుశ్శాసనుడు నిశ్శేషం

## ష - ష

## హ- హ

## ణ - ణ



దణ్ణం

దణ్ణం క్షుణ్ణం

గురువుకు దణ్ణం పెడదాం

క్షుణ్ణంగా చదువుదాం.

## స - స



బస్సు

నమస్సు తపస్సు సరస్సు ధనస్సు

ఇది మా ఊరి బస్సు

ఇంద్రధనుస్సులో ఏడు రంగులు కనబడతాయి.

## కృత్యవేదిక

- పదాలు రాద్దాం.




ఉదా: ఉషస్సు

______________

______________

______________

______________

- ప్రాస పదాలు వెదకి రాద్దాం.




ఉదా: క్షుణ్ణం - దణ్ణం

1. గొప్పలు - ............
2. ఎద్దు - ............
3. శిరస్సు - ............
4. సబ్బు - ............
5. గొడ్డు - ............

- సూచించిన వత్తుగల అక్షరాల కింద గీత గీద్దాం.

్చ పప్పు, కుచ్చులు, డబ్బు, నిచ్చెన

్బ డబ్బా, బొగ్గు, సబ్బు, కట్టెలు

్ద అగ్గి, అద్దం, పెద్ద, ఎద్దులు

్ప కప్ప, ముగ్గు, పప్పు, సబ్బు

- ఇచ్చిన పదంలోని అక్షరాలతో అర్థవంతమైన కొత్త పదాలు రాద్దాం.

కండబలం

ఉదా : కలం ______________

______________

______________

- సరియైన అక్షరంతో ఖాళీలను పూరిద్దాం.

ద్దె, ప్పు, బ్బు, శ్శే, ణ్ణ, ళ్ళు, డ్డ, స్సు


ఉదా: 1) రుబ్బురోలు 2) ద ____ ం 3) మ ____ లు 4) దు ____ టి

5) ని ____ షం 6) నీ ____ 7) సర ____ 8) గొ___లి

- పదాన్ని చిత్రంతో జత చేద్దాం.

బస్సు డబ్బా కళ్ళు మద్దెల









## మంచి మాటలు (అనులేఖనం)

1. మంచి మాట ముద్దు - కల్లలాడ వద్దు.

2. చాడీలు చెప్ప బోకు - మంచి విడవ బోకు.

3. కీడుచేయ ముప్పు - వాదులాడ తప్పు.

4. కలసి మెలసి మెలుగు - కలిమి బలిమి కలుగు.



# ఎవరు నేర్పారు?

**విందాం - పాడుదాం - అభినయిద్దాం.**



చెట్టునున్నా రామచిలుక
మాట నేర్పిందీ!



కూ... అంటూ కోయిలమ్మా
పాట నేర్పిందీ...!




గంతులేసే కోతీ నాకు
ఆట నేర్పిందీ...!



నీటిలోని చేపా నాకు
ఈత నేర్పిందీ...!



చెరువు గట్టున చెవులా పిల్లి
పరుగు నేర్పిందీ...!



బడిలోని టీచరమ్మా
పాఠం నేర్పిందీ...!!

- శ్రీ బెలగాం భీమేశ్వరరావు

నీవు ఏయే జంతువులు/పక్షులతో ఏమేం నేర్చుకున్నానో పాట రూపంలో చెప్పడానికి ప్రయత్నించు.

# వైరూప్య ద్విత్వాలు

## క - ౘ

● విందాం - అందాం.



అక్క బొక్కెనతో నీరు తోడింది. మొక్కలకు పోసింది.
మొక్కలు బాగా పెరిగాయి.
చక్కని పూలు పూశాయి.




టక్కరి

నక్క

చక్కెర

చుక్క

చొక్కా

చుక్కల చొక్కా తొడుక్కో.

టక్కరి నక్క ఎక్కడ?

చక్కెర కలిపిన చిక్కని పాలు తాగు.

నక్కి నక్కి చూచెను అక్కడ.

**కృత్యాలు:**

● సరియైన అక్షరంతో ఖాళీలు పూరిద్దాం.

1) బొ ...... న (క్క/క్కె) 3) చి .......... డు (క్కి/క్కు)

2) ట ...... రి (క్క/క్కె) 4) వ ......... లు (క్కు/క్క)

● చదువుతా-రాస్తా

చిక్కము, తక్కువ, ఎక్కువ, చక్కని చుక్క, ముక్కుకు ముక్కెర,
చక్కెర పొంగలి, చిక్కుడు కాయలు.

# త - ్త

- విందాం - అందాం.



చెదురు మదురుగ చెత్తను విసరకు
చెత్తను వేయి చెత్తకుండిలో
ముత్తెము వోలెను మెరియును మీ గది.



కత్తెర

అత్త

గుత్తి

ఉత్తరం

పుత్తూరు

విత్తనం

**కృత్యాలు:**

- సరియైన అక్షరంతో ఖాళీలు పూరిద్దాం.

1) క ..... ర (త్తి/త్తె)

2) ఉ ..... రం (త్తొ/త్త)

3) ము ..... ము (త్తె/త్తొ)


4) గు ........ (త్తు / త్తి)

అత్త కత్తెరతో పూల గుత్తులు కత్తిరించింది.

పుత్తూరు మామకు ఉత్తరం రాశాను.

రైతు పత్తి విత్తనాలు విత్తాడు.

విద్యార్థులు రెండు జట్లుగా ఏర్పడాలి. ఒక జట్టువారు ఒకపదం చెప్పాలి. రెండవ జట్టు వారు ఆ పదాన్ని ఉపయోగిస్తూ ఒక వాక్యం చెప్పాలి.




# న - ్న

● విందాం - అందాం



మన్ను తిన్న కన్నను జూచి
యశోదమాత కోప్పడగా
విన్నది కన్నది నిజము కాదని
వెన్నదొంగ తన నోటిని చూపెను.





కన్ను

పిన్ని | గిన్నె | చిన్న | గన్నేరు | అన్న | చిన్నారి

పిన్ని చిన్నికి గిన్నెలో అన్నం తినిపించింది.

నిన్న నాన్నతో సంతకు పోయాము.

అన్న, చిన్ని వెన్నెలలో ఆడారు.

చిన్నారి బాలలు గన్నేరు పూలను కోశారు.

కృత్యాలు :

○ లో అక్షరాలు రాసి పదాలు రాద్దాం.

(వె) — (న్న)

ఉదా: వెన్న

______

______

______

______

● చదువుతా-రాస్తా


- గిన్నెలో వెన్న
- జొన్న కంకులు
- గున్న ఏనుగు
- ఉన్నికంబళి
- పండువెన్నెల
- గుండుసున్న

# మ-్మ

- విందాం - అందాం

అమ్మమ్మ రమ్మని పిలిచింది.
కమ్మని కథలు వినిపించింది.
బొమ్మలు చాల చూపించింది.
ఆడుకొమ్మని పంపించింది.





నిమ్మకాయ

బామ్మ | అమ్మ

తుమ్మలు | తమ్ముడు

నిమ్మ | బొమ్మలు

తమ్ముడు తుమ్మలు తుమ్మాడు.

అమ్మ నిమ్మరసం తాగింది.

అమ్మమ్మ బొమ్మలు చేసింది.

కృత్యాలు :

- 'మ' ఒత్తు పదాలకు వలయం చుడదాం.

అక్కడ, తమ్ముడు, కత్తెర, తొమ్మిది
కొమ్మలు, బస్సు, మబ్బు, తుమ్మెద
అప్పడం, బొమ్మ, పచ్చడి, నిమ్మకాయ

- పూవులోని అక్షరాలతో పదాలు రాద్దాం.




ఉదా: కొమ్మ

_______

_______

_______


_______

- చదువుతా-రాస్తా

అమ్మాయి, తొమ్మిది, నిమ్మకొమ్మ, జమ్మిఆకు, తుమ్మకాయ, గుమ్మడితీగ, దానిమ్మపండు

## కృత్యవేదిక

1) కంప్యూటర్‌లోని 'క' వత్తుకు □, 'త' వత్తుకు ○ చుడదాం.




2) బొమ్మల సహాయంతో వాక్యాలు రాస్తా.



బంతి బల్ల ______ ఉంది.



బంతి బల్ల ______ ఉంది.




ఈ బుగ్గ ______




ఈ బుగ్గ ______

పైన ఖాళీలలో పూరించిన పదాలను 'వ్యతిరేక పదాలు' అంటారు.


# ఉయ్యాల - జంపాల





కోతులు ఎక్కడున్నాయి?

కోతులు ఏమి చూశాయి?



కోతులు ఏం చేస్తున్నాయి?



వలతో ఏం చేస్తున్నాయి?



కట్టిన వలలు ఏవిధంగా కనిపిస్తున్నాయి?

కోతులు ఏం చేస్తున్నాయి?

# య - ్య

- విందాం - అందాం

నెయ్యి నెయ్యి ఏమి నెయ్యి?
నెయ్యి నెయ్యి ఆవు నెయ్యి.

సుయ్యి సుయ్యి ఏమి సుయ్యి?
సుయ్యి సుయ్యి మంచి నీటి సుయ్యి

పొయ్యి పొయ్యి ఏమి పొయ్యి?
పొయ్యి పొయ్యి పిడకల పొయ్యి







ఉయ్యూరు

తాతయ్య

నెయ్యి

తాతయ్య ఉయ్యూరు నుంచి నెయ్యి తెచ్చాడు.

అయ్యమ్మ సుయ్యి సుయ్యిమని గారెలు వేసింది.

కృత్యాలు:

- చదువుతా, చూసిరాస్తా.

మామయ్య ______ ______ ______ ______

ఉయ్యూరు ______ ______ ______ ______

- పెట్టెలోని అక్షరాలతో పదాలు రాద్దాం.

| | | |
|---|---|---|
| | నె | |
| పొ | య్యి | సు |
| | గొ | |

ఉదా: గొయ్యి
______
______
______

- చదువుతా-రాస్తా

గొయ్యి, కొయ్య బొమ్మ, రొయ్య మీసం, పెయ్యదూడ, సగ్గుబియ్యం, వెయ్యిరూపాయలు, ఉయ్యాల జంపాల

# ర-్ర

● వినదాం - అందాం



మేము మర్రిచెట్టు కింద బంతి ఆట ఆడుతున్నాము. బంతి మర్రి తొర్రలో పడింది. బంతిని తీయాలని చూశాము కాని అందలేదు. ఇంతలో బుర్రమీసాల తాత అటుగా వచ్చారు. సంగతి తెలుసుకొని తొర్రలో నీరు పోయండర్రా అని చెప్పారు. నీరు పోయగానే బంతిపైకి వచ్చింది.



విసనకర్ర

బుర్ర మీసం

తుర్రు

గొర్రె

మర్రి

తొర్ర

బర్రె

బుర్ర మీసాల తాత విసనకర్రతో విసిరాడు.

మర్రితొర్రలోని పావురాయి తుర్రుమని ఎగిరింది.

బర్రె, గొర్రె కలిసి మర్రి నీడలో మేసాయి.

● చదువుతా-రాస్తా

చేతికర్ర, బర్రెపాలు, ఎర్రచీమ, కీలుగుర్రము, గొర్రెలమంద, మర్రిఊడ.


# ల - ్ల

- విందాం - అందాం

నా గారాల చెల్లి
బంగారు తల్లి



మల్లెలు, మొల్లలు
మాలగ అల్లెను
నల్లని జడలో
మెల్లగ తురిమెను



ఇల్లు

అల్లరి హరివిల్లు పల్లె
తల్లి ఉల్లి

పల్లెకు పోదాం అల్లరి చేద్దాం,
ఉల్లిచేసేమేలు తల్లికూడా చేయదు,
ఆకాశంలో హరివిల్లు విరిసింది.

**కృత్యాలు:**

- జతపరుస్తా

| | | |
|---|---|---|
| జ — డ | | ల్లా |
| జి — డు | | ల్లు |
| చె — యి | | ల్ల |
| ఇ — | | ల్లే |
| అ — ము | | ల్లె |

- అక్షరాలను సరిచేసి పదాలు రాస్తా.

ఉదా: ల్లె చె లు - చెల్లెలు

1) ల్లి పి - ______

2) ము ల్ల బె - ______

3) ల్లి త - ______

4) అరిల్ల - ______

- చదువుతా-రాస్తా

ఉల్లిపాయ, తెల్లపిల్లి, మల్లెపూవు, పెంకుటిల్లు, వానజల్లు, హరివిల్లు, పల్లెటూరు, నల్లబల్ల, జిల్లేడు, వెల్లుల్లి, పల్లేరుకాయ

# వ - ్వ

- వినదాం - అందాం



బోసినవ్వుల పాపాయి కిలకిల కిలమని నవ్వింది.
కాలి మువ్వలు ఘల్లు ఘల్లు మన
మువ్వల సవ్వడి చేసింది.





దువ్వెన

అవ్వ బువ్వ గవ్వ

రవ్వ మువ్వ నవ్వు

అవ్వ బువ్వ తినిపించింది.

గవ్వల ఆట ఆడుదాం.

రవ్వపాయసం తిందాం.

దివ్వెల వెలుగులో మువ్వ గోపాలుడు.

**కృత్యాలు:**

- జతపరుస్తా

| | |
|---|---|
| న — ది | వ్వ |
| ర — | వ్వె |
| దు — న | వ్విం |
| కొ — త్తి | వ్వు |
| ను — లు | వ్వొ |

- అక్షరాలను సరిచేసి పదాలు రాస్తా.

ఉదా: గ లు వ్వ - గవ్వలు

1) న వ్వె దు ______

2) ము క వ్వ ______

3) న లు వ్వు ______


4) వ్వ ము లు ______

- చదువుతా-రాస్తా.

పాలబువ్వ, బోసినవ్వు, రవ్వలగాజులు, నువ్వులనూనె, కవ్వము, సిరిసిరి మువ్వలు

## కృత్యవేదిక

**1) చిత్రాన్ని చూసి పదాలు రాస్తా.**



__________ __________

__________ __________

__________ __________

__________ __________

**2) జతపరుస్తా - రాస్తా.**

| | | | |
|---|---|---|---|
| 1. గొర్రెల | అ) ఊడలు | ఉదా: | గొర్రెల మంద |
| 2. కొయ్య | ఆ) బియ్యం | | __________ |
| 3. సగ్గు | ఇ) మంద | | __________ |
| 4. మర్రి | ఈ) బొమ్మ | | __________ |

**3) బొమ్మకు బదులు పదం పెట్టి వాక్యం రాస్తా.**

గోడ మీద  __________

 తో మజ్జిగ చిలుకు __________

అబ్బాయి  తో దువ్వుకున్నాడు. __________

**4) విందాం-రాద్దాం.**

కట్టెల పొయ్యి, ఊడల మర్రి, కొయ్యబొమ్మ, తక్కెడ, శివధనుస్సు, పత్తివిత్తనం, ఉల్లిపాయ.

# ఒత్తుల పాట

వినదాం-పాడుదాం



| | | |
|---|---|---|
| రెక్కకు చెక్కకు | - ్క - | కాఒత్తు |
| మొగ్గకు ముగ్గకు | - ్గ - | గాఒత్తు |
| గచ్చుకు కుచ్చుకు | - ్చ - | చాఒత్తు |
| బజ్జికి బుజ్జికి | - ్జ - | జాఒత్తు |
| పిట్టకు పొట్టకు | - ్ట - | టాఒత్తు |
| బిడ్డకు లడ్డుకు | - ్డ - | డాఒత్తు |
| నత్తకు గిత్తకు | - ్త - | తాఒత్తు |
| ఎద్దుకు గద్దకు | - ్ద - | దాఒత్తు |
| చిన్నకు అన్నకు | - ్న - | నాఒత్తు |
| ఉప్పుకు పప్పుకు | - ్ప - | పాఒత్తు |
| మబ్బుకు సబ్బుకు | - ్బ - | బాఒత్తు |
| కొమ్మకు రెమ్మకు | - ్మ - | మాఒత్తు |
| రొయ్యకు కొయ్యకు | - ్య - | యాఒత్తు |
| తొర్రకు బుర్రకు | - ్ర - | రాఒత్తు |
| చెల్లికి మల్లికి | - ్ల - | లాఒత్తు |
| గువ్వకు మువ్వకు | - ్వ - | వాఒత్తు |
| కళ్ళకు పళ్ళకు | - ్ళ - | ళాఒత్తు |

## చిత్రాలు చూద్దాం - పేర్లు రాద్దాం.



# ఒత్తుల మూట విప్పుదాం

## (సమూహ కృత్యం)

(విద్యార్థులందరు గుండ్రంగా కూర్చుంటారు. వారిమధ్య ఒత్తులు వ్రాసి ఉన్న కార్డుల మూట ఉంటుంది.)



1వ విద్యార్థి : 'చక చకా చెబుదాం'.

మిగతా విద్యార్థులు : 'ఒత్తుల మూట విప్పుదాం'

(1వ విద్యార్థి మూటను విప్పి అందులో నుండి ఒక కార్డును తీసి... 'ఒత్తు, ఒత్తు' అంటాడు)

మిగతా విద్యార్థులు : 'ఏం ఒత్తు'

1వ విద్యార్థి : ఒత్తు ఒత్తు 'క' ఒత్తు.

(మిగతా విద్యార్థులు 'క' ఒత్తుతో తలా ఒక పదం చెబుతారు. ఉదా: 'అక్క' .... 'చుక్క' .... మొదలగునవి. ఇలా 'క' ఒత్తుతో పదాలు చెప్పటం అయిపోయాక మరొక విద్యార్థి/విద్యార్థిని లేచి వెళ్లి, మూటలో నుండి మరొక కార్డును తీస్తాడు/తీస్తుంది. ఈ విధంగా ఆట కొనసాగుతుంది.)

# అమ్మ మాట

(ద్విత్వాక్షరాల కథ)

ఒక అడవిలో చూడముచ్చటైన ఒక జింకపిల్ల ఉండేది. అది చెంగు చెంగున ఎగురుతూ అడవంతా తిరుగుతూ ఉండేది. ఒక రోజు వాళ్ళ అమ్మ దానితో చూడు



పాపా! ఈ అడవిలో సింహాలు, పులులు, జిత్తులమారి జంతువులు ఉంటాయి. పదిలంగా ఉండాలి. అలా అని అక్కడికి, ఇక్కడికి పోవద్దని నేను చెప్పను. నలుగురితో కలిసి మెలిసి ఉండటం మంచిదే. కాని అడవి దాటి పోవద్దు. జింకపిల్ల అలాగేనంది. కాని అడవిలో తిరిగి తిరిగి జింక పిల్లకు విసుగు వచ్చింది. అడవి దాటి పోవాలనిపించింది. అమ్మ మాట మనస్సులో మెదిలింది. ఏమి కాదులే అనుకుంది.





జింకపిల్ల అడవి దాటి నెమ్మదిగా ఊరివైపు వెళ్ళింది. ఒక ఇంటి ముందున్న బుజ్జిపాప జింకపిల్లను చూసి అహ్హాహ్హా! అని నవ్వింది. జింకపిల్ల కూడా బుజ్జిపాప దగ్గరగా వెళ్ళింది. బుజ్జిపాప ఇచ్చిన పచ్చగడ్డి తిన్నది. ఇద్దరూ కలిసి ఆడారు. బాగా ఆడిన జింకపిల్ల అలసిపోయి అక్కడే నిదురపోయింది.





కాసేపటికి ఆ బుజ్జిపాప అమ్మా, నాన్న ఇంటికి వచ్చారు. అక్కడ నిదురపోతున్న జింకపిల్లను మెల్లిగా పట్టుకొని ఒక తాడుతో పెరట్లో కట్టేశారు. అడవిలో తల్లిజింక తన పిల్ల రాకపోయేసరికి తల్లడిల్లి పోయింది.





అంతటా వెదికింది. చివరకు పెరటిలో కట్టేసిన జింకపిల్లను చూసింది. బాధపడింది. కొద్ది దూరంలో ఉండే తన స్నేహితి ఎలుకను సహాయం అడిగింది. ఎలుక సరేనని అక్కడికి వెళ్ళి, తన కొశ్శ పళ్ళతో కొరికి కొరికి తాడు మొత్తాన్ని తెంపింది. అంతే .... జింక ఎలుకను తన మీద కూచోబెట్టుకొని, పిల్లతో కూడా కళ్ళుమూసి తెరిసేలోగా అడవికి చేరుకుంది.



నీతి : ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలి.

- డా॥ యం. హరికిషన్

## కృత్యవేదిక

**1)** అర్థాలు : తల్లడిల్లు = బాధపడు; కొశ్శపళ్ళు = పదునైన పళ్ళు

1. అడవిలో ఏయే జంతువులు ఉంటాయి?
2. నీవు ఏయే జంతువులను చూశావు?
3. నీకు ఏ జంతువు అంటే ఇష్టం? ఎందుకు?
4. అమ్మమాట కథ మీ ఇంట్లో వాళ్ళకి చెప్పండి.

## 2) సరియైన సమాధానమును (✓) గుర్తుతో గుర్తించండి.

1. చెంగు చెంగున ఎగురుతూ అడవంతా తిరుగుతుండేది.

   అ) కుక్కపిల్ల ఆ) పిల్లిపిల్ల ఇ) జింకపిల్ల

2. అడవి దాటి పోవద్దని చెప్పింది.

   అ) బామ్మ ఆ) నాన్న ఇ) అమ్మ

3. జింకపిల్లను చూచి అహ్హాహ్హా! అని నవ్వింది.

   అ) ముసలమ్మ ఆ) తాతయ్య ఇ) బుజ్జిపాప

4. తన కొశ్శపళ్ళతో కొరికి కొరికి తాడు మొత్తాన్ని తెంపేసింది.

   అ) ఉడుత ఆ) ఎలుక ఇ) కుక్క

## 3) భాషను తెలుసుకుందాం/నేర్చుకుందాం.

- 'ఒకటి-ఒకటి కంటే ఎక్కువ' గురించి తెలుసుకుందాం.

| ఒకటి | | ఒకటి కంటే ఎక్కువ | |
|---|---|---|---|
| మేక |  | మేకలు |  |
| పడవ |  | పడవలు |  |
| కుండ |  | కుండలు |  |
| బాతు |  | బాతులు |  |

- వ్యతిరేకపదాలు తెలుసుకుందాం.

1) దూరం × దగ్గర 2) మూసి × తెరచి 3) బాధ × ఆనందం

4) చివర × మొదలు 5) అక్కడ × ఇక్కడ 6) పైన × కింద

- ఖాళీలను సరియైన గుర్తుతో పూరించండి.


1) నీ పేరు ఏమిటి ____ ( . / ? )

2) ఇద్దరు కలిసి ఆడారు ____ ( . / ? )

సృజనాత్మకత :

- నీవు అమ్మతో బజారుకు / సంతకు వెళ్ళినపుడు నీవు దారి తప్పితే ఏం చేస్తావు?

## మర్యాద - మన్నన




- కింది పరిచ్ఛేదమును చదివి ప్రశ్నలకు జవాబులు రాద్దాం.

తరగతిలోని విద్యార్థులు అరటి, ఆపిల్, సపోటా, మామిడి, ద్రాక్ష, జామ, దానిమ్మ పండ్లు తెచ్చారు. ఉపాధ్యాయురాలు వాటిని ముక్కలు చేసి పండ్ల సలాడ్ తయారు చేసారు. పిల్లలందరు ఆ సలాడ్ రుచి చూసి ఆహా! భలే బాగుందన్నారు.

1) పండ్ల సలాడ్ ఎవరు తయారు చేసారో వలయం చుట్టండి.

అ) విద్యార్థులు ఆ) ఉపాధ్యాయురాలు ఇ) అందరు

2) విద్యార్థులు ఏయే పండ్లు తెచ్చారు?

______________________

______________________



3) విద్యార్థులు పండ్ల సలాడ్ రుచి చూసి ఏమన్నారు?

______________________

______________________

# బొంగరం!



**వినదాం - పాడుదాం - అభినయిద్దాం.**





ఉంది నాకు బొంగరం
అందమైన బొంగరం
రింగు రింగు మనుచు తిరుగు
రంగు రంగు బొంగరం॥

బడికి వెళ్ళకుండనె
చదువు చదువ కుండనె
ముద్దు ముద్దు రాతలూ
దిద్దు 'నేల' పలక పై॥



ఎవరు చెప్పిరింత విద్య
ఎట్లు వచ్చె నింత నేర్పు
గుక్క బట్టి తిరుగునూ
గుమ్మ గాను తిరుగునూ॥



చూడ బోతె కొయ్యముక్క
చూడ వేడుకైన గుక్క
బలే బలే బొంగరం
బంగరంటి బొంగరం॥


– కీ.శే. సమతారావు



**కృత్యాలు:**

- మీకు ఏయే ఆట వస్తువులంటే ఇష్టం? వాటి బొమ్మలు గీయండి. పేర్లు రాయండి.
- మీకు తెలిసిన కొన్ని ఆట వస్తువుల పేర్లు చెప్పండి.
- బొంగరం ఎలా తిరుగును?
- బొంగరాన్ని దేనితో తయారు చేస్తారు?

# సంయుక్తాక్షరాలు



నమస్కారం | సూర్యుడు | పద్మము

మేల్కొను | తూర్పు | మహాత్ముడు | నాట్యం

పెందలకడనే మేల్కొనుము.

మహాత్మాగాంధీ మన జాతిపిత.

గురువుకు నమస్కరించుము.

నెమలి నాట్యం చేసింది.

జాహ్నవి | సూర్యుడు

జాహ్నవి నా స్నేహితురాలు.

సూర్యుడు తూర్పున ఉదయించును.

**కృత్యాలు:**

- '్మ' వత్తు ఉన్న పదాలకు ◯ వలయం చుడదాం.

కల్పన, ధర్మరాజు, మౌర్యులు, చర్మము, మహాత్ముడు, కుర్చి, అష్టమి, భీష్ముడు, వ్యత్యాసం, ప్రభావతి, నిర్మల, శీర్షిక.

- విందాం - రాద్దాం.

పద్మ పద్యం చదివెను.
మర్కటం అనగా కోతి.
ఐకమత్యంతో మెలగాలి.

- చదువుతా (ప్రకాశ పఠనం)

రెండు కొండల మధ్యనుంచి సూర్యుడు ఉదయించాడు. సూర్యకిరణాలు సోకగానే కొలనులోని పద్మములు వికసించాయి. బాలుడు సూర్యుడు ఉదయించకముందే మేల్కొన్నాడు. సూర్యనమస్కారం చేస్తున్నాడు. రోజు సూర్యనమస్కారం చేయడం ఆరోగ్యానికి మంచిది.



సంక్రాంతి

ప్రాణి

సంక్రాంతి పంటల పండగ.

ప్రాణులయెడ దయ చూపాలి.

చక్రము


అశ్వం

పర్వతం



అశ్వం అనగా గుర్రం.

పర్వతాలు ఎత్తుగా ఉంటాయి.



సరస్వతి

వస్తువు

సుదర్శనము

సంతలో అనేక రకాల వస్తువులు లభిస్తాయి.

పుస్తకం

కస్తూరి కథల పుస్తకాలు తెస్తుంది.

కృత్యాలు:

- పదాలు వెదికి రాద్దాం.

| | | |
|---|---|---|
| ప | మం | ము |
| చి | త్ర | ము |
| ఛ | ము | ము |


________________

________________

________________

________________

- పదాలు రాద్దాం.




భక్తి

________________

________________

________________

- చదువుతూ (ప్రకాశ పఠనం)

సంక్రాంతి పండుగను సంక్రాంతి పర్వము అని కూడా అంటారు. ముంగిట సంక్రాంతి ముగ్గులు వేస్తారు. గొబ్బెమ్మలు పెడతారు. ద్వారాలకు తోరణాలు కడతారు. హరిదాసులు కీర్తనలు పాడుతూ ఇంటింటికి వస్తారు. ప్రతి ఇంటిలో అనేక రకాల పిండి వంటలు చేస్తారు. పండుగ సమయం ఎంతో ఆనందంగా గడుస్తుంది.

## కృత్యవేదిక

1) చదువుతూ, చూచి రాస్తా.

వర్షము   విష్ణుము   సర్పము   వ్యాయామము

శిల్పి   దర్బారు   ధర్మరాజు   మర్కటము


2) గీత గీసిన అక్షరాలకి '్క' వత్తు పెట్టి చదువుదాం. రాద్దాం.

| | | | |
|---|---|---|---|
| ఉదా: ఉతంఠ | అయస్సాంతం | మరటం | జటాబండి |
| ఉత్కంఠ | ________ | ________ | ________ |
| | మారండేయుడు | పురస్సారం | పిడోలు |
| | ________ | ________ | ________ |

3) విందాం - రాద్దాం.

విశ్రాంతి, పద్మము, ముత్యం,
ఉపాధ్యాయుడు, కృష్ణుడు,
ఇష్టము, ఉత్సాహము, ఉర్దూ,
స్వాగతం, రక్తము, ప్రాణులు,
జట్కాబండి.

4) ఒత్తులను పదాలతో జోడిద్దాం.



## 5) చిత్రాలను పదాలతో జోడిస్తా.


కుర్చీ


ఖర్జూరం


రత్నము


పుస్తకము

## 6) చక్రంలోని పదాలు రాస్తా.




_______________ _______________

_______________ _______________

_______________


## 7) విందాం రాద్దాం.

1. ఖడ్గమృగము 2. ప్రయత్నం 3. పడక కుర్చీ 4. దుర్గాబాయి

## 8) కింది వత్తులను సరియైనచోట పెట్టి రాద్దాం, చదువుదాం.

్గ , ్న , ్చ , ్వ , ్ర , ్జ


ఉదా:



## సృజనాత్మకత :

**జవాబులు చెబుతాం.**

- చిక్కులో ఎన్ని సైకిళ్ళు ఉన్నాయి?
- చిక్కులో నుండి ఎన్ని సైకిళ్ళను బయటకు తీయగలం?




కింది వస్తువుల ఉపయోగాన్ని మీ సొంత వాక్యంలో రాయండి.






# చిట్టి చెల్లెలు

వినదాం - పాడుదాం - అభినయిద్దాం.



చిట్టి చెల్లెలు వచ్చింది
మెరిసే రాఖీ తెచ్చింది
నుదుటన తిలకం దిద్దింది
నోట్లో మిఠాయి పెట్టింది
చేతికి రాఖీ కట్టింది
మంగళహారతి ఇచ్చింది
ఒకరికి ఒకరం తోడంది
ముద్దుల చెల్లెలు నేనంది.
అన్న తెచ్చిన బహుమతి చూసి
భలే బాగని మురిసింది.

– డా॥ శ్రీ పత్తిపాక మోహన్

## కృత్యవేదిక

### 1) విందాం - సంభాషిద్దాం.

- మీ ఇంట్లో ఏయే పండుగలు జరుపుకుంటారు?
- ఈ సంవత్సరము రాఖీ పండుగను ఎలా జరుపుకున్నారు?

### 2) గేయం చదివి జవాబులు రాద్దాం.

1. రాఖీ ఎవరు తెచ్చారు?
2. రాఖీ ఎవరికి కట్టింది?
3. అన్న చిట్టి చెల్లెలి కొరకు ఏమి తెచ్చాడు?

### 3) కింది వాటిని పూరిద్దాం:

1. నుదుటన దిద్దింది ______
2. చేతికి కట్టింది ______
3. అన్న తెచ్చింది ______


### 4) గేయంలోని ప్రాస పదాలను గుర్తిద్దాం - రాద్దాం

ఉదా : వచ్చింది - తెచ్చింది

పెట్టింది - ______ తోడంది - ______

**సృజనాత్మకత :**

కింది రాఖీ బొమ్మకు రంగులు వేద్దాం.



చిత్రాన్ని పేరుతో జతపరుద్దాం.



బతుకమ్మ పండుగ



హోళీ పండుగ



రంజాన్ పండుగ



క్రిస్మస్ పండుగ

# మర్యాద రామన్న తీర్పు

సోమయ్య చాలా అమాయకుడు, పేదవాడు. ఒకసారి అతను బజారుకు వెళ్ళాడు. అక్కడ ఒక దుకాణంలో పకోడీలు, బజ్జీలు చేస్తున్నారు. సోమయ్యకు నోరూరింది. వాటిని చూస్తూ నిలబడ్డాడు. అది చూసి దుకాణదారుడికి కోపం వచ్చింది. తేరగా మా వంటకాల వాసన చూస్తున్నావా! మర్యాదగా డబ్బు కట్టు అంటూ నిలదీసాడు. సోమయ్య బిత్తర పోయాడు. ఈ గొడవకు జనమంతా పోగయ్యారు.



ఇంతలో గ్రామంలోని వారికి న్యాయం చెప్పే మర్యాద రామన్న అటువైపు వచ్చాడు. సంగతి అంతా విన్నాడు. దుకాణదారునితో ‘‘నువ్వు అడిగింది న్యాయమే. అయితే సోమయ్య పేదవాడు కనుక అతని బాకీ నేను తీరుస్తాను’’ అన్నాడు. మొల నుంచి డబ్బుల సంచీ తీసాడు. దుకాణదారుడి చెవి దగ్గర పెట్టి గలగల లాడించాడు.

‘‘సోమయ్య వంటకాల వాసన పీల్చాడు కాబట్టి నీకు బాకీపడ్డాడు. నువ్వు నా డబ్బుల చప్పుడు విన్నావు కాబట్టి నీ బాకీ తీరిపోయింది’’ అన్నాడు రామన్న. అతని తీర్పుకు అందరూ చప్పట్లు కొట్టారు. దుకాణదారుడు మాత్రం సిగ్గుతో తల వంచుకున్నాడు.

## కృత్యవేదిక

1) అర్థాలు : జనమంతా = ప్రజలంతా; బాకీ = అప్పు; నోరూరింది = తినాలనిపించింది.

1. దుకాణంలో ఏం చేస్తున్నారు?
2. నీవు మీ అమ్మ చేసే ఏయే వంటకాల వాసనను గుర్తించి, పేర్లు చెప్పగలవు?
3. నీ నూరూరించే పిండివంటల పేర్లు చెప్పుము.
4. ఈ కథ చివరి భాగం చెప్పకుండా తీర్పుచెప్పమని మీ ఇంటి వారిని అడుగు.

2) సరియైన పదాన్ని ఎంచుకొని ఖాళీలను పూరించండి.

1. సోమయ్య చాలా ____________. (సోమరి / అమాయకుడు)
2. తేరగా మా వంటకాల ____________ చూస్తున్నావా. (వాసన / రుచిని)
3. డబ్బు సంచిని దుకాణాదారుడి చెవి దగ్గర పెట్టి ____________ లాడించాడు. (బిరబిర/గలగల)

3) గీత గీసిన పదాన్ని తొలగించి ఇచ్చిన పదాన్ని చేర్చి వాక్యాన్ని సరిచేసి రాయండి.

1. <u>సోమయ్య</u> చాలా అమాయకుడు. (గీత)
2. రామన్న తీర్పుకు <u>అందరూ</u> చప్పట్లు కొట్టారు. (రవి)
3. <u>సోమయ్య</u> బిత్తర పోయాడు. (అందరూ)

4) భాష నేర్చుకుందాం.

న్యాయము × అన్యాయము    నిలబడుట × కూర్చొనుట    కోపం × శాంతం

5) విందాం - రాద్దాం.

సోమయ్య, పకోడీలు, బజ్జీలు, మర్యాద, న్యాయము, తీర్పు, రామన్న, పిల్చాడు, చప్పట్లు.

6) జట్టుపని

మీ స్నేహితులను వాళ్ళకు ఇష్టమైన తినుబండారాల పేర్లను అడిగి రాయండి.

| వ.క్ర. | స్నేహితుని పేరు | తినుబండారాలు. |
|---|---|---|
| 1 | | |
| 2 | | |
| 3 | | |

## 7) భాషావగాహన

- ఒకటి — ఒకటి కంటే ఎక్కువ

| ఒకటి | ఒకటి కంటే ఎక్కువ |
|---|---|
| 1) జింక | ____________ |
| 2) ____________ | పిల్లలు |
| 3) రోజు | ____________ |
| 4) ____________ | జంతువులు |
| 5) మాట | ____________ |

- విరామచిహ్నాలు :

హాలో! నేను స్వల్ప విరామచిహ్నాన్ని.
నన్ను ఆంగ్లంలో 'కామా' అంటారు.
హాలో! నా పేరు రవి. నన్ను ముద్దుగా బుజ్జి అంటారు.
సరే! నీవు ఎక్కడుంటావు?
నేను వాక్యంలో కొంత విరామం కావాల్సిన చోట్ల ఉంటాను.
ఉదా: అమ్మ మామిడి, అరటి, పనస పండ్లను తెచ్చింది.





అరే! నీ వెవరు?
నా పేరు ఆశ్చర్యార్థక చిహ్నం.
నేను ఎవరైనా పిలిచినపుడు, లేదా ఆశ్చర్యం, భయం తెలిపేచోట ఉంటాను.
ఉదా. రవీ! ఇలారా.
అబ్బో! ఎంత పెద్ద లడ్డో.
బాబోయ్! పులి.

# నేను - నా పని


నేను రైతును
పొలం దున్నుతాను
పంటలు పండిస్తాను.



నేను దర్జీని
బట్టలు కుడతాను.



నేను వైద్యుణ్ణి
రోగికి మందులు ఇస్తాను.



నేను ఉపాధ్యాయురాలిని
చదువు నేర్పుతాను.



నేను సైనికుణ్ణి
దేశాన్ని కాపాడుతాను.



నేను చిత్రకారుణ్ణి
చిత్రాలు గీస్తాను.



బొమ్మలకు బదులు పదాలతో వాక్యాలు పూర్తి చేస్తా.

1. నేను  తో దున్నుతా. నేను ................ తో దున్నుతా.

2. నేను  తో బట్టలు కత్తిరిస్తా. నేను ................ తో బట్టలు కత్తిరిస్తా.

3. నేను  తో కొయ్యను కోస్తా. నేను ................ తో కొయ్యను కోస్తా.

# షికారు

**విందాం - పాడుదాం - అభినయిద్దాం.**



అమ్మా నాన్నా అక్కా నేనూ
షికారు కెళ్ళాము...!
సముద్రపొడ్డున నడుస్తూ
మేమూ సరదా పడ్డాము...!

జొన్నా పొత్తులు ఐస్క్రీములూ
అక్కడ తిన్నాము...!
హోరున వీచే గాలికి మేమూ
సంబరపడ్డాము...!




సముద్ర గవ్వలు నత్తగుల్లలూ ఎన్నో ఏరాము...!
కెరటాల్ రయ్యిన ఎగిరితె మేమూ బెంబేలెత్తాము.
అమ్మా నాన్నల అక్కున చేరీ ధైర్యం పొందాము...!!

– శ్రీ బెలగాం భీమేశ్వరరావు




**కృత్యాలు:**

- సెలవు రోజున మీరు ఎక్కడికి వెళ్ళారు?
- అక్కడ ఏం చూశారు? ఏమేం తిన్నారు?
- పాటను పొడిగిస్తా.

అన్నా నేను బామ్మతో కలిసి
సంతకు వెళ్ళాము.

.......................................

.......................................



● మంచి మాటలు - మంచి పనులు



మొక్కలు నాటుదాం-రక్షిద్దాం.



నీటిని పొదుపు చేద్దాం.



అబ్బాయి - అమ్మాయి
ఇద్దరూ సమానం.



అందరం చదువుదాం
ముందుకు సాగుదాం.

# రహదారి నియమాలు (గోడ చిత్రం)



పుట్‌పాత్‌పై నడవాలి. పుట్‌పాత్ లేనిచో రహదారి కుడిపక్కన నడవండి.



జీబ్రా క్రాసింగ్ దగ్గరే రోడ్డు దాటండి.



ముందు కుడివైపు చూడండి.



తర్వాత ఎడమవైపు చూడండి.



మరల కుడివైపు చూడండి.



ఇప్పుడు ఏ వాహనం రానిచో నడుచుకుంటూ రోడ్డు దాటండి.

# వన్నెచిన్నెలు

**విందాం - పాడుదాం - అభినయిద్దాం.**

నింగిన ఉన్న మబ్బులగుంపుకు
నీలం రంగెవరేశారు.

చిన్నారి చిలుక ముక్కుకు
ఎరుపు రంగెవరు పూశారు.


చెట్టున ఉన్న సిరిమల్లె పూలలో
తెలుపు రంగెవరు నింపారు.

పెరటిలోని చేమంతి పువ్వుకు
పసుపు రంగెవరు పులిమారు.

నీడనిచ్చు ఆ చెట్ల ఆకులకు
పచ్చని రంగెవరద్దారు.

ఇన్ని వన్నెలు ఇన్ని చిన్నెలు
ప్రకృతి ఇచ్చిన బహుమానాలు.





- జతపరుస్తా. చెబుతా. రాస్తా.



తెలుపు

కాకి రంగు నలుపు



నలుపు



ఆకుపచ్చ



ఎరుపు

- చిత్రాన్ని చూసి వారేం చేస్తున్నారో చెబుతా/ రాస్తా.



అబ్బాయి అమ్మమ్మకు నీళ్ళు యిచ్చి సహాయ పడుతున్నాడు.







# పుట్టినరోజు పండుగ




**అమ్మ :** అక్షితా! లేమ్మా లే. నీకు జన్మదిన శుభాకాంక్షలు.

**అక్షిత :** ధన్యవాదాలు అమ్మా.

**అమ్మ :** చక్కగా తలంటుస్నానం చేయిస్తాను. క్రొత్త బట్టలు తొడుక్కుందువుగాని!

**అక్షిత :** ఓ! అలాగే, సాయంకాలం నా స్నేహితులను మన ఇంటికి పిలవనా?

**అమ్మ :** అలాగే, ముందు నీవు తయారవ్వు బడికి వెళ్ళాలి కదా.
(చక్కగా పట్టు పరికిణి వేసుకున్న అక్షితను చూసి)
ఇవిగో ఈ చాక్లెట్లు నీ తరగతి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇవ్వు.

అశ్రత : అలాగే, మా మంచి అమ్మ.

(సాయంకాలం బడి నుండి ఇంటికి తిరిగి వచ్చి)

చూడమ్మా! నా స్నేహితులు మన ఇంటికి రానన్నారు. వాళ్ళు ఎక్కడికో వెళ్ళాలట.

అమ్మ : ఫర్వాలేదు. మేము కూడ నిన్ను వేరేచోటుకు తీసుకు వెళ్ళాలనుకున్నాము.

అశ్రత : భలే! భలే! కాని ఎక్కడికి?

అమ్మ : తర్వాత చెప్తాను గాని, ముందు పాలు తాగి తయారవ్వు.

(అశ్రత, ఆమె అమ్మ, నాన్న, నానమ్మ తాతయ్యలు పిల్లల పార్కుకు వెళ్ళారు. 'హేపీ బర్త్‌డే అశ్రత' అని రాసి ఉన్న బోర్డును చూసి ఆశ్చర్యపడింది. ఇంతలో అశ్రతా! అని గట్టిగా అరుస్తూ చప్పట్లు కొడుతూ స్నేహితులంతా వచ్చారు.)

అశ్రత : అరే! ఇందుకా మీరంతా మా ఇంటికి రానన్నారు.

(అందరు, ఔనౌను అంటూ తల ఊపారు. తరువాత స్నేహితులందరు కలిసి కేక్ తెచ్చారు, ఆమె పుట్టిన రోజు పండుగను ఉత్సాహంగా జరిపారు.)

## కృత్యవేదిక

**1) కింది వానితో సరియైన సమాధానానికి ( ✓ ) గుర్తును పెట్టండి.**

1. పుట్టిన రోజు జరుపుకుంటున్నది.

   అ) రవీన   ఆ) అశ్రత   ఇ) సమీర

2. అమ్మ తరగతిలో పంచడానికి ఇచ్చినవి.


   అ) బజ్జీలు   ఆ) బిస్కట్లు   ఇ) చాక్లెట్లు

3. అశ్రత వేసుకున్న పరికిణి.

   అ) నూలు పరికిణి   ఆ) పట్టు పరికిణి   ఇ) ఖద్దరు పరికిణి

2) మీ పుట్టిన రోజును ఎలా జరుపుకున్నారో తరగతిలో చెప్పండి.

3) గడులను పూరిద్దాం.




4) వ్యతిరేక పదాలు రాస్తా :

| | |
|---|---|
| మంచి × చెడు | కొత్త × పాత |
| సంతోషం × దుఃఖం | నవ్వు × ఏడుపు |

5) సమూహ పదాలు రాస్తా :


తాళం, పూల, ద్రాక్ష → గుత్తి = తాళం గుత్తి, ________, ________

మేకల, ఆవుల, గొర్రెల → మంద = ________, ________, ________

గడ్డి, కట్టెల → మోపు = ________, ________

ఆకుల, పుస్తకాల → కట్ట = ________, ________

- భాషను తెలుసుకుందాం - నేర్చుకుందాం.
- స్త్రీలింగ పదాలు - పులింగ పదాలు తెలుసుకుందాం.




పై చిత్రములను, వాటి కింది పదములను పరిశీలించండి.
అందులో అమ్మ, నానమ్మ, అమ్మాయి - ఇవి స్త్రీలను తెలియ జేయుచున్నవి. వీటిని 'స్త్రీలింగ పదములు' అని అందురు.
నాన్న, తాతయ్య, అబ్బాయి - ఇవి పురుషులను తెలియ జేయుచున్నవి. కావున వీనిని 'పులింగ పదములు' అని అందురు.

## సృజనాత్మకత

### చిత్రాల సహాయంతో చదువుతా.

అనగనగా ఒక అడవి. ఆ అడవికి రాజు  . ఆ రోజు సింహం పుట్టినరోజు  సింహం గుహను  తో అలంకరించాయి.  అడవిలోకెళ్ళి  వాయించి దండోర వేసింది. అది విన్న  సింహానికి బహుమానంగా  తెచ్చింది.  తేనె తెచ్చింది.  తన చిట్టి చేతులతో పూల గుచ్ఛం తెచ్చింది.  పుట్టినరోజు పాటపాడింది.  నాట్యం చేసింది. జంతువులన్నీ గంతులు వేస్తు ఆనందంగా గడిపాయి.  అందరికి మిఠాయిలు పంచింది.

## చిత్రాన్ని చూద్దాం - సొంత మాటల్లో రాద్దాం.




ఉపాధ్యాయుడు వివిధ చిత్రాలతో పిడిగల సూచనాఫలకాలను తయారు చేసుకోవాలి. పిల్లలు ఒకవైపు  గుర్తు, రెండవైపు  గుర్తులతో పిడిగల ప్రకటన ఫలకాలు తయారు చేయాలి. ఉపాధ్యాయుడు తరగతిలోని పిల్లలను రెండు జట్లుగా చేయాలి. ఉపాధ్యాయుడు ఒక చిత్రఫలకాన్ని చూపగానే విద్యార్థులు అది తప్పా, ఒప్పా అను దానిని తమ చేతిలోని ఫలకంతో తెలియజేయాలి.

ఉదా :











# ఎందుకు?

గేయాన్ని జట్లవారీగా ప్రశ్న జవాబు రూపంలో పాడుదాం.



ఎండలు కాసే దెందుకురా?
మబ్బులు పట్టే టందుకురా.

మబ్బులు పట్టే దెందుకురా?
వానలు కురిసే టందుకురా.

వానలు కురిసే దెందుకురా?
చెరువులు నిండే టందుకురా

చెరువులు నిండే దెందుకురా?
పంటలు పండే టందుకురా.

పంటలుపండే దెందుకురా?
ప్రజలు బ్రతికే టందుకురా.

– కీ.శే. సమతారావు

## సూర్యుడు

సూర్యుని వెలుతురు కనబడగానే మనకు తెల్లవారింది అని తెలుస్తుంది. సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు. పడమర అస్తమిస్తాడు. సూర్యుని వలన వెలుతురు, ఎండ లభిస్తాయి. ఎండల వలన వానలు కురుస్తాయి. ఎండా వానలతో పంటలు పండుతాయి. తినటానికి తిండి లభిస్తుంది.

సూర్యుణ్ణి చూస్తే మనకే కాదు చెట్లకు, పిట్టలకు కూడా సంతోషమే, అందుకే సూర్యుణ్ణి 'లోకబాంధవుడు' – అంటారు. అంటే అందరికి 'బంధువు' అని అర్థం.

## కృత్యవేదిక

1) పదాలకు తగిన బొమ్మలు గడులలో గీస్తా.

| సూర్యుడు | మబ్బులు | వాన |
|---|---|---|

2) ఖాళీలను పూరిస్తా.

1. సూర్యుడు __________ న ఉదయిస్తాడు. 2. సూర్యుడు __________ అస్తమిస్తాడు.

3) సరియైన జవాబును ఎన్నుకొని వాక్యాన్ని తిరిగిరాస్తా.

1. సూర్యుని ఇలా కూడా అంటారు? (లోకపాలకుడు / లోకబాంధవుడు)
2. సూర్యుని వలన లభించేవి? (వెలుతురు / చీకటి / గాలి)
3. సూర్యుని చూస్తే సంతోషం? (కొండలకు / గుట్టలకు / చెట్లకు)

4) ఇవ్వబడిన పదాలను సరియైన గడిలో రాస్తా.

(పంటలు, ఎండ, వానలు, వెలుతురు)

సూర్యుని వలన ☐ వెలుతురు లభిస్తాయి. ఎండ వలన ☐ కురుస్తాయి.

వానల వలన ☐ పండుతాయి.

5) దిక్కులు నేర్చుకుంటా.



ఉదయిస్తున్న సూర్యునికి ఎదురుగా నిలబడాలి.

చేతులు పక్కలకు చాపాలి.

ముఖానికి ఎదురుగా ఉన్న దిక్కు – తూర్పు

వెనుక వైపున ఉన్న దిక్కు – పడమర

కుడి చేతి వైపున ఉన్న దిక్కు – దక్షిణం

ఎడమ చేతి వైపున ఉన్న దిక్కు – ఉత్తరం

● ప్రాజెక్టుపని : సూర్యుని సహాయంతో పాఠశాల మరియు ఇంటి దిక్కులను గుర్తిద్దాం.

# బాలరాముడు - పాలబువ్వ


కథచదువుదాం - కథచెబుదాం.

- కీ.శే. గిడుగు రాజేశ్వరరావు


తల్లి కౌసల్య ...


''చందమామ రావె. జాబిల్లి రావే.
కొండెక్కి రావె - గోగుపూలు తేవె
బండెక్కి రావె - బంతిపూలు తేవె
తేరు మీద రావె - తేనెపట్టు తేవె
పల్లకిలో రావె - పాలు పెరుగు తేవె
అన్నింటినీ తేవె - అబ్బాయి కివ్వవే
అని పాడుతూ ....

రామునికి బువ్వ తినిపించబోయింది.




రాముడు మారాం చేసాడు. కానీ చందమామ కిందకు వస్తాడా! రాడు. ఏమి చేయాలో తండ్రి దశరథునికి కూడా తోచలేదు. మంత్రి సుమంతుని పిలిపించాడు.







రాముడు బువ్వ తింటూ చందమామతో ఆడుకున్నాడు. ఆనందించాడు.

## కృత్యవేదిక

### 1) విందాం - సంభాషిద్దాం.

1. మీకు చందమామ అనిన ఎందుకు ఇష్టమో చెప్పండి.
2. బడికి వచ్చేందుకు మిమ్మల్ని ఎవరు తయారు చేస్తారు?

### 2) కొత్తపదాలు నేర్చుకుందాం.

జాబిల్లి = చందమామ, చంద్రుడు; బువ్వ = అన్నం; మార్గము = దారి

### 3) ఒక్కొక్క వాక్యములో జవాబులు రాద్దాం.

1. బాలరాముడు తల్లితో ఏమిస్తే బువ్వతింటానన్నాడు?
2. రాముని తల్లి పేరు.

### 4) కింది ఖాళీలను పూరిద్దాం.

1. జాబిల్లి తెచ్చి ఇస్తేనే ______________ తింటానన్నాడు.
2. రామునికి చందమామను ______________ లో చూపించాడు.

### 5) కింది పదాలకు వ్యతిరేక పదాలు రాద్దాం.

1. దగ్గర × [      ] 2. కింద × [      ]

### 6) నాయనా! రామా! ఇదిగో చందమామ.

పై వాక్యములో ఎన్ని పదాలు ఉన్నాయి?

- ఇదిగో అను పదంలో ఎన్ని అక్షరాలు ఉన్నాయి? ఏయే అక్షరాలు ఉన్నాయి?

### 7) విందాం - రాద్దాం :

దశరథుడు, జాబిల్లి, సుమంతుడు, పాలబువ్వ, కౌసల్య, మంత్రి, మార్గము

- **ప్రాజెక్టుపని :**


కింది పదాలను అద్దంలో చూసి చదవండి. ఎలా అనిపించిందో తరగతిలో చర్చించండి.





## సృజనాత్మకత:

### అ) కథను పొడిగిస్తా



కాకి ఒకటి నీటి కొరకు కావ్ కావ్మనెను.

ఇటు అటు చూడగ కుండ కంటబడెను.

కుండలోకి తొంగిచూడ నీరు అడుగునుండెను.

..........................................................

..........................................................

### ఆ) మనకు కావలసిన వస్తువుల గురించి దుకాణదారుని అడుగుదాం?

కిరాణా దుకాణం



1. మీ దగ్గర సబ్బులు ఉన్నాయా?
2. ______________________________
3. ______________________________
4. ______________________________
5. ______________________________

# ఆరోగ్యం - ఆనందం



## విందాం - పాడుదాం - అభినయిద్దాం.



వేళకు తిండిని తినేదెందుకు?
పుష్టిగ చక్కగ ఉండేటందుకు
ఆరోగ్యాన్ని పొందేటందుకు
ఆనందంగా బ్రతికేటందుకు.

కూరగాయలూ తినేదెందుకు?
బోలెడు సత్తువ వచ్చేటందుకు
బిరబిర చరచర నడిచేటందుకు
చకచక బలముగ పెరిగేటందుకు.

పండ్లను మనము తినేదెందుకు?
పోషకాలను పొందేటందుకు
ఉత్సాహంగా ఆడేటందుకు
ఉల్లాసంగా పాడేటందుకు.

– డా. ఎస్. మంగాదేవి



# తుంటరి కోతి



అనగనగా ఒక అల్లరి కోతి. అది అడవిలో గెంతులు వేస్తుంటే దాని కాలుకి ముల్లు గుచ్చుకుంది. ఊరిలోకి వెళ్లి చెక్కపని చేసే చెలమయ్యను ముల్లు తీయమంది. అతను ముల్లును తీసి పక్కకున్న పొదలో విసిరేసాడు. అప్పుడు కోతి నా ముల్లు నాకు ఇవ్వు అన్నది. ముల్లు పొదలో పడిపోయింది ఎలా తీయను అని చలమయ్య అన్నాడు. కోతి ససేమిరా ఒప్పుకోలేదు. ముల్లు ఇవ్వమని మొండికేసింది. ''నా ముల్లయినా ఇవ్వు నీ కత్తైనా ఇవ్వు' అని గొడవ చేసింది. చేసేది లేక చలమయ్య తన కత్తిని కోతికి ఇచ్చేసాడు.



కోతి కత్తి తీసుకొని నడవసాగింది. దారిలో కాంతమ్మ చేతితో కట్టెలు విరుస్తూ కనిపించింది. కోతి ఆమెకు కత్తిని ఇచ్చి కట్టెలు కొట్టుకోమంది. కట్టెలు కొడుతుండగా కత్తి విరిగిపోయింది. ''నా కత్తైనా ఇవ్వు నీ కట్టెలైనా ఇవ్వు' అని తుంటరి కోతి గోల చేసింది. కోతి బాధ పడలేక కాంతమ్మ కట్టెల మోపు ఇచ్చేసింది. మోపు నెత్తిన పెట్టుకొని







వెళ్ళసాగింది కోతి. కొద్ది దూరంలో అంజమ్మ అట్లు వేయడానికి పొయ్యిలోకి కట్టెలకోసం వెతుకుతున్నది. కోతి ఆమెకు కట్టెలు ఇచ్చింది. ఆమె ఆ కట్టెలు పొయ్యిలో పెట్టి అట్లు వేసింది. కట్టెలు కాలిపోగానే కోతి ''కట్టెలైనా ఇవ్వు నీ అట్లైనా ఇవ్వు'' అని పట్టు పట్టింది.



అంజమ్మ ఇచ్చిన అట్లు తీసుకొని పోతుండగా దారిలో ఆకలితో ఏడుస్తున్న పిల్లవాడు కనిపించాడు. పిల్లవాడి చేతిలో డప్పు ఉంది. కోతి అట్లు తినమని పిల్లవానికిచ్చింది. అట్లు తిన్నాడు. అప్పుడు కోతి 'నా అట్లైనా ఇవ్వు నీ డప్పైనా ఇవ్వు అని అల్లరి చేసింది.

అబ్బాయి ఇచ్చిన డప్పు వాయిస్తూ కోతి ....
ముల్లు పోయి కత్తి వచ్చె ఢం ఢం ఢం.
కత్తి పోయి కట్టెలు వచ్చె ఢం ఢం ఢం
కట్టెలు పోయి అట్లు వచ్చె ఢం ఢం ఢం
అట్లు పోయి డప్పు వచ్చె ఢం ఢం ఢం
ఢం ఢం ఢం .... ఢం ఢం ఢం... డఢం డఢం డఢం ....
అంటూ ఊరంతా తిరిగింది.



## కృత్యవేదిక

**1) కింది వానిలో సరియైన సమాధానానికి (✓) గుర్తును పెట్టండి.**

1. అడవిలో గెంతుతూ వస్తుంటే ముల్లు గుచ్చుకుంది.

   అ) కుక్కకి  ఆ) కోతికి  ఇ) మేకకి

2. వడ్రంగి కోతికి ముల్లుకు బదులుగా ఇచ్చినది.

   అ) సుత్తి  ఆ) కత్తి  ఇ) కట్టె

3. కోతికి కట్టెలు పోయి వచ్చినవి.

   అ) అట్లు  ఆ) లడ్లు  ఇ) రొట్టెలు

4. అట్లు పోయి కోతికి వచ్చినది.

   అ) పళ్ళెం  ఆ) డప్పు  ఇ) గుడ్డ

**2) అర్థాలు :**

ససేమిరా = ఏమాత్రము; గొడవ = పోట్లాట; తుంటరి = చిలిపి, కొంటె.

**3) భాషను తెలుసుకుందాం-నేర్చుకుందాం.**

| | | |
|---|---|---|
| వెళ్లుట × వచ్చుట | అప్పుడు × ఇప్పుడు | ఇచ్చుట × తీసుకొనుట |

**4) కథను పూరిద్దాం.**


కోతి → ముల్లు గుచ్చుకుంది → ______ → కత్తిని ఇచ్చాడు → ______ → కట్టెల మోపు → ______ → అట్లు ఇచ్చింది → ______ → డప్పు ఇచ్చాడు → ______

- **ప్రాజెక్టుపని :**

తుంటరికోతి కథను మీ సొంత మాటలలో చెప్పండి.
తరగతిలో నాటకంగా అభినయించి చూపండి.

## సృజనాత్మకత

అ) కింది చిత్రాలను గమనించండి. 'సింహం-చిట్టెలుక' కథ చెప్పండి.



ఆ) ప్రశ్నిద్దాం - జవాబులు చెబుదాం.



- విద్యార్థులు చిత్రపఠనం చేయాలి. ఇద్దరేసి విద్యార్థులు జతలుగా తరగతి ముందుకు రావాలి. చిత్రం ఆధారంగా ఒకరు ఒక ప్రశ్నవేయాలి. మరొకరు దానికి జవాబు చెప్పాలి.

ఉదా: 1వ అబ్బాయి : ప్రశ్న : ఎలుగుబంట్లు ఎక్కడ ఉన్నాయి?

2వ అబ్బాయి : జవాబు : ఎలుగుబంట్లు మాల్‌లో ఉన్నాయి.

# పదాల గారడి

| 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|
| ఒక రోజున | తాబేలు | స్నేహితులను కలిసింది | కుందేలు |

| 5 | 6 | 7 |
|---|---|---|
| దారిలో | పొలాలలో కనబడిన | పరుగుతీయసాగింది |
| **8** | **9** | **10** |
| వెనుకకు చూడగా | నిలకడగా | ఆహారాన్ని తిన్నది |
| **11** | **12** | **13** |
| పరుగుపందెం | చెట్టుక్రిందకూర్చుని | పెట్టుకున్నాయి |
| **14** | **15** | **16** |
| కునుకుతీసింది | ఎగురుతూ గెంతుతూ | అయితే |
| **17** | **18** | **19** |
| కనబడలేదు | పరుగుసాగించి | గెలిచింది |

అంకెల అనుసారం పదాలు రాస్తూ. కథను పూర్తి చేస్తా

అ) 1, 4, 2, 11, 13 ______________________________

ఆ) 4, 15, 7 ______________________________

ఇ) 5, 3 ______________________________

ఈ) 6, 10 ______________________________

ఉ) 8, 2, 17 ______________________________

ఊ) 12, 14 ______________________________

ఋ) 16, 2, 9, 18, 19 ______________________________

## इयत्ता १ ली ते ८ वी साठीची पाठ्यपुस्तक मंडळाची वैशिष्ट्यपूर्ण पुस्तके

- मुलांसाठीच्या संस्कार कथा
- बालगीते
- उपयुक्त असा मराठी भाषा शब्दार्थ संग्रह
- सर्वांच्या संग्रही असावी अशी पुस्तके
- स्फूर्तीगीत
- गीतमंजुषा
- निवडक कवी, लेखक यांच्या कथांनी युक्त पुस्तक





















**पुस्तक मागणीसाठी www.ebalbharati.in, www.balbharati.in संकेतस्थळावर भेट द्या.**

***साहित्य पाठ्यपुस्तक मंडळाच्या विभागीय भांडारांमध्ये विक्रीसाठी उपलब्ध आहे.***

ebalbharati

विभागीय भांडारे संपर्क क्रमांक : पुणे - ☎ २५६५९४६५, कोल्हापूर- ☎ २४६८५७६, मुंबई (गोरेगाव) - ☎ २८७७१८४२, पनवेल - ☎ २७४६२६४६५, नाशिक - ☎ २३९१५११, औरंगाबाद - ☎ २३३२१७१, नागपूर - ☎ २५४७७१६/२५२३०७८, लातूर - ☎ २२०९३०, अमरावती - ☎ २५३०९६५

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411 004.

बालभारती इयत्ता दुसरी (तेलुगु)

₹ 51.00

